RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 66 | మార్చి 25 బుధవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 66 | March 25 Wednesday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


జీహెచ్ఎంసీ అభివృద్ధికి రూ.15 వేల కోట్లు: అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి 2

# వినే ఓపిక బీఆర్ఎస్‌కు లేదు

## అసెంబ్లీలో భట్టి విక్రమార్క ఘాటు విమర్శలు



హైదరాబాద్ జనసంఘర్షణ
తెలంగాణ బడ్జెట్‌పై శాసనసభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వినే ఓపిక లేక, చర్చకు నిలవలేక బీఆర్ఎస్ సభ్యులు బడ్జెట్ ప్రతులను చించి సభను వీడటం వారి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. గత పదేళ్ల పాలనలో ప్రతిపక్షాల గొంతు నొక్కిన వారు, ఇప్పుడు తాము ప్రతి అంశానికి సమాధానం చెబుతామన్నా వినకుండా పారిపోతున్నారని విమర్శించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ.. విద్యార్థులకు పాఠశాలల్లో అల్పాహారం అందించడం, వారం వారం పాలు, రాగిజావ ఇవ్వడం తప్పా? అని ఆయన ప్రశ్నించారు. అలాగే, ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరిస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం రూ. 1.20 కోట్ల ప్రమాద బీమా కల్పించామని, ఇది 7.50 లక్షల కుటుంబాలకు భరోసా ఇస్తుందని

మిగతా 2వ పేజిలో..

## 27న కల్యాణం, 28 పట్టాభిషేకం

భద్రాద్రిలో శ్రీరామనవమి వేడుకలకు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు



భద్రాచలం జనసంఘర్షణ
భద్రాచల పుణ్యక్షేత్రంలో త్వరలో జరగనున్న శ్రీరామనవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల చర్యలు చేపడుతోంది. ఈ నెల 27న స్వామివారి కళ్యాణోత్సవం, 28న మహా పట్టాభిషేక మహోత్సవాలు జరగనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. ఇప్పటికే ఈ వేడుకలకు రావాల్సిందిగా గవర్నర్, ముఖ్యమంత్రులకు ఆహ్వానాలు అందాయి. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా 27న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రిని సందర్శించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేయనుండటంతో అందుకు సంబంధించిన శిలాఫలకాల ఏర్పాటును అధికారులు వేగవంతం చేశారు. మిథిలా స్టేడియంలో వీవీఐపీలు, వీఐపీలతో పాటు సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కలెక్టర్ అంకిత్ స్వయంగా ఏర్పాట్లను పరిశీలించి, విధుల్లో ఉండే అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పోలీసు బందోబస్తు మరియు ట్రాఫిక్ నియంత్రణలో ఎక్కడా

మిగతా 2వ పేజిలో..

## 'సాదాబైనామా'లకు శాశ్వత పరిష్కారం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, మార్చి 24 జనసంఘర్షణ :
రాష్ట్రంలో 2020 నుంచి పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. శాసనమండలిలో సభ్యులు నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాదాబైనామాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించినప్పటికీ, 2020 ఆర్.ఓ.ఆర్. చట్టంలో

మిగతా 2వ పేజిలో..

## మోడీకి ట్రంప్ ఫోన్

- పశ్చిమాసియా ఉద్రిక్తతలపై మోదీ-ట్రంప్ చర్చలు: ● శాంతి పునరుద్ధరణే లక్ష్యంగా భారత్ మద్దతు



న్యూఢిల్లీ జనసంఘర్షణ
పశ్చిమాసియాలో రోజు రోజుకూ మారుతున్న పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఫోన్ ద్వారా చర్చలు జరిపారు. ఈ సంభాషణలో ప్రధానంగా పశ్చిమాసియాలో శాంతి భద్రతలు మరియు హోర్ముజ్ జలసంధిని తిరిగి ప్రారంభించాల్సిన ఆవశ్యకతపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

మిగతా 2వ పేజిలో..

## విజయవాడలో ఉగ్ర లింకుల కలకలం

- ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్న కౌంటర్ ఇంటెలిజెన్స్

విజయవాడ జనసంఘర్షణ
ఆంధ్రప్రదేశ్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధాలు ఉన్నాయనే అనుమానంతో విజయవాడలో ముగ్గురు యువకులను పోలీసులు అరెస్ట్ చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తమైన ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం, మంగళవారం విజయవాడలోని వించిపేట మరియు భవానీపురం ప్రాంతాల్లో మెరుపు దాడులు నిర్వహించింది. సోషల్ మీడియా వేదికగా ఉగ్రవాద సంస్థలకు మద్దతుగా పోస్టులు పెడుతున్నారనే పక్కా సమాచారంతో 20 నుండి 21 ఏళ్ల వయస్సు గల ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారి నివాసాల్లో సోదాలు నిర్వహించిన అధికారులు, సెల్‌ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకుని ప్రస్తుతం రహస్య ప్రదేశంలో విచారిస్తున్నారు.

మిగతా 2వ పేజిలో..

## మతం మారితే ఎస్సీ హోదా ఉండదు

### ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీజనసంఘర్షణ
మతమార్పిడి చేసుకున్న వ్యక్తులకు షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) రిజర్వేషన్లు మరియు సంబంధిత హక్కులు వర్తించవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. క్రైస్తవ మతంలోకి మారిన వారికి ఎస్సీ హోదా కింద లభించే రాయితీలు ఉండవని పేర్కొంటూ, గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం హిందూ, సిక్కు మరియు బౌద్ధ మతాలకు చెందిన వారు మాత్రమే ఎస్సీ హోదాను పొందేందుకు అర్హులని, క్రైస్తవ మతంలో కుల వ్యవస్థకు తావులేదని న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం తేల్చి చెప్పింది. బాపట్ల జిల్లాకు చెందిన చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. వృత్తిరీత్యా పాస్టర్‌గా ఉన్న ఆనంద్,

మిగతా 2వ పేజిలో..

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
25 బుధవారం, మార్చి 2026

# వినే ఓపిక బీఆర్ఎస్‌కు లేదు

**మొదటిపేజీ తరువాయి..** తెలిపారు. గతంలో ఉద్యోగులను నిర్బంధించిన బీఆర్ఎస్ నేతలకు ఈ అభివృద్ధి ఇష్టం లేకే సభ నుంచి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. రైతు సంక్షేమం గురించి మాట్లాడుతూ.. ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని, వ్యవసాయాన్ని పండుగ చేయడమే తమ లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ. 9 వేల కోట్లు రైతు భరోసా కింద జమ చేశామని, సన్నధాన్యం పండించే రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇచ్చి తీరుతామని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వంలా ఓట్ల కోసం ఆస్తులను కుదువబెట్టే సంస్కృతి తమది కాదని హితవు పలికారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి పథకాలకు రూ. 50 వేల కోట్లు కేటాయించామని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రజాస్వామ్యబద్ధంగా పాలన కొనసాగిస్తామని ఆయన పునరుద్ఘాటించారు.

# 27న కల్యాణం, 28 పట్టాభిషేకం

**మొదటిపేజీ తరువాయి..** లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ వేడుకల పర్యవేక్షణలో ఐటీడీఏ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో దర్శనం కల్పించేందుకు కృషి చేస్తున్నారు.

# మోడీకి ట్రంప్ ఫోన్

**మొదటిపేజీ తరువాయి..** అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ప్రపంచ దేశాల అవసరమని ఈ సందర్భంగా ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

ఇరాన్‌పై దాడుల విషయంలో ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయాల నేపథ్యంలో ఈ చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇరాన్ ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులను ఐదు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించిన మరుసటి రోజే ప్రధాని మోదీతో సంభాషించడం గమనార్హం. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు త్వరగా తగ్గి, శాంతి నెలకొనేందుకు భారత్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని మోదీ స్పష్టం చేశారు. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ కూడా ఈ చర్చల వివరాలను సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే హోర్ముజ్ జలసంధి రక్షణ మరియు పునరుద్ధరణ విషయంలో భారత్-అమెరికా తమ సహకారాన్ని కొనసాగించాలని నిర్ణయించాయి.

# మతం మారితే ఎస్సీ హోదా ఉండదు

**మొదటిపేజీ తరువాయి..** తనపై అభ్యంతరం తెలిపిన స్థానికులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే, ఆయన క్రైస్తవ మతాన్ని స్వీకరించి దశాబ్ద కాలంగా పాస్టర్‌గా కొనసాగుతున్నందున, ఆయనకు ఎస్సీ చట్టం కింద రక్షణ పొందే అర్హత లేదని ప్రతివాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ వాదనతో ఏకీభవించిన సుప్రీంకోర్టు.. ఒక వ్యక్తి క్రైస్తవ మతాన్ని స్వీకరించిన తర్వాత ఎస్సీ హోదాను కోల్పోతారని, తద్వారా అట్రాసిటీ చట్టం కింద ఫిర్యాదు చేసే విచారణార్హత వారికి ఉండదని స్పష్టం చేస్తూ ఏపీ హైకోర్టు నిర్ణయాన్ని ఖరారు చేసింది.

## విజయవాడలో ఉగ్ర లింకుల కలకలం

**మొదటిపేజీ తరువాయి..** ప్రాథమిక విచారణలో వీరు విదేశీ ఉగ్రవాద భావజాలానికి ఆకర్షితులైనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ నెట్‌వర్క్‌కు హైదరాబాద్‌తో సంబంధాలు ఉన్నట్లు సమాచారం అందడం గమనార్హం. హైదరాబాద్‌కు చెందిన ఒక మహిళ ఈ వ్యవహారంలో కీలక సూత్రధారిగా వ్యవహరించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. విజయవాడలో యువకుల అరెస్ట్ వార్త తెలియగానే ఆమె పరారవ్వడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోంది. అసలు వీరికి ఏ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయి? వీరిని ఎవరు ప్రేరేపిస్తున్నారు? అనే కోణంలో పోలీసులు లోతైన దర్యాప్తు జరుపుతున్నారు.

## ఇంటిమిట్టలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**ఒంటిమిట్ట, మార్చి24 :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. గర్భాలయంలో సీతారామలక్ష్మణమూర్తులను, ముఖ మండపంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీమన్నారాయణ, హనుమంతుడు, రంగ మండపంలో జయవిజయులు, గరుడాళ్వారు, బలిపీఠం, ధ్వజ స్తంభాన్ని, భక్త సంజీవరాయ స్వామి ఆలయాన్ని, పవిత్ర జలాలతో శుద్ధి చేశారు. రామయ్య క్షేత్రంలో పూజలు చేశారు. అనంతరం సుగంధ ద్రవ్యాల మిశ్రమాన్ని గోడలకు లేపనం చేశారు. రామయ్య దర్శనాన్ని ఉదయం 8.30 గంటల నుంచి ఆపేశారు. ప్రత్యేక పూజల అనంతరం ఉదయం 11.30 గంటలకు అనుమతి ఇస్తామని అధికారులు తెలిపారు. డిప్యూటీ ఈవో ప్రశాంతి, డీఈ నాగరాజు, ఆలయ పర్యవేక్షకుడు హనుమంతయ్య, తనిఖీ అధికారి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# లొంగిపోయిన మావోయిస్ట్ నేత పాపారావు

**బీజాపూర్,మార్చి24 :** మావోయిస్టు అగ్రనేత పాపారావు అలియాస్ సున్నం చంద్రయ్య పోలీసుల ఎదుట లొంగిపోయాడు. 17 మంది అనుచరులతో బీజాపూర్ ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. లొంగిపోయిన వారిలో 10 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నారు. వారి నుంచి భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బస్తర్ ప్రాంతానికి చెందిన పాపారావుపై రూ.2 కోట్ల రివార్డు ఉంది. అతడిపై 50 కేసులు ఉన్నాయి. సుక్మా జిల్లా కలెక్టర్ అపహరణ ఉదంతంలో పాపారావు కీలక పాత్ర పోషించాడు. 76 మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలోనూ ఇతడి హస్తం ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

## 'సాదాబైనామా'లకు

# శాశ్వత పరిష్కారం

**మొదటిపేజీ తరువాయి..** వాటి పరిష్కారానికి సరైన మార్గం చూపలేదని విమర్శించారు. భూ భారతి చట్టం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొంటూ, గతంలో కొనుగోలుదారు మరియు అమ్మకందారు ఇద్దరి నుంచి అఫిడవిట్ తీసుకోవాలన్న నిబంధన వల్ల క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించామన్నారు. దీనిని సవరిస్తూ, ఇకపై కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకుంటే సరిపోయేలా జీ.ఓ. 76ను విడుదల చేశామని, దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 9 లక్షలకు పైగా దరఖాస్తుదారులకు మేలు జరుగుతుందని తెలిపారు.

నక్షా లేని 413 గ్రామాలకు గాను 5 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా రీ-సర్వే నిర్వహించామని, ప్రతి సర్వే నెంబర్‌కు ఆధార్ మాదిరిగానే 'భూధార్' కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. త్వరలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో, ప్రతి జిల్లాలో 70 గ్రామాల చొప్పున భూ సర్వే నిర్వహించి, దశలవారీగా భూధార్ కార్డులు అందజేస్తామని చెప్పారు. ధరణి పోర్టల్‌లోని లోపాలను ఆసరాగా చేసుకుని కొంతమంది మీ-సేవ నిర్వాహకులు 3.99 కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేశారని, దీనిపై ఉన్నత స్థాయి విచారణ జరిపించామని తెలిపారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని, ఆ సొమ్మును రికవరీ చేస్తామని స్పష్టం చేశారు.

మండలి సభ్యులు తాతా మధుసూదన్ అడిగిన మరో ప్రశ్నకు సమాధానమిస్తూ.. గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా, అర్ధరాత్రి తీసుకురావడం వల్లే కొత్త భూ సమస్యలు పుట్టుకొచ్చాయని మంత్రి విమర్శించారు. ధరణిలోని 40, 41 మాడ్యుల్స్‌ను భూ భారతిలో 6కు కుదించామని, ఏప్రిల్ చివరి నాటికి పూర్తిస్థాయిలో భూ భారతి పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

# జీహెచ్ఎంసీ అభివృద్ధికి రూ.15 వేల కోట్లు: అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**మేడ్చల్ అభివృద్ధిపై పగ పట్టొద్దంటూ ఎమ్మెల్యే మల్లారెడ్డి విన్నపం**

**హైదరాబాద్, మార్చి 24:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం మొదలుపెట్టిన పనులకు తమ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో స్పష్టం చేశారు. మున్సిపల్ శాఖ అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రణాళిక రూపొందించారని తెలిపారు. మంగళవారం శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ.. జీహెచ్ఎంసీ అభివృద్ధి కోసం రూ.15 వేల కోట్ల నిధులు మంజూరు చేశామని, అయితే అందులో కేవలం రూ.122 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఎమ్మెల్యేలు చెబుతున్నారని పేర్కొన్నారు. 2016లో ఎస్ఆర్‌డీపీని తీసుకువచ్చారని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, మరో 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని మంత్రి ప్రకటించారు.

ఎందుకు గెలిచానా అనిపిస్తోంది: మల్లారెడ్డి

అంతకుముందు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ.. జవహర్ నగర్ ప్రాంతం తన గుండెకాయ వంటిదని, హైదరాబాద్ చెత్త అంతా అక్కడే వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్య వల్ల రెండున్నర లక్షల మంది ప్రజలు వాసన భరించలేక అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు. కేటీఆర్ హయాంలో చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేసినా, మేడ్చల్ నియోజకవర్గం అతలాకుతలమైందని విమర్శించారు. "శ్రీధరన్నా.. మీకు దండం పెడతా, మాపై పగ పట్టకండి. మేడ్చల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి" అని కోరారు. గత పదేళ్లుగా అక్కడ రోడ్లు, డ్రైనేజీలు లేవని, కొన్ని చోట్ల కరెంటు స్తంభాలు కూడా లేవని వ్యాఖ్యానించారు. దీనిపై శ్రీధర్ బాబు స్పందిస్తూ.. గత పదేళ్లుగా అభివృద్ధి జరగలేదన్న నిజాన్ని ఒప్పుకున్నందుకు మల్లారెడ్డిని అభినందించారు.

### రేవంత్ రెడ్డిని సీఎం చేసింది నేనే!

అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని సీఎం చేసింది తానేనని, రెడ్డి సామాజిక వర్గంలో రేవంత్ తప్ప మరెవరూ పవర్‌ఫుల్ నాయకుడు లేరని గతంలో రెడ్డి సంఘం సమావేశంలో తానే చెప్పానని గుర్తు చేశారు. ఎవరు అవునన్నా కాదన్నా తాను, రేవంత్ అన్నదమ్ములమేనని మల్లారెడ్డి చెప్పుకొచ్చారు.

## బిల్లుల చెల్లింపును హైకోర్టులో తేల్చుకోండి

**పెద్దిరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ**

**న్యూఢిల్లీ, మార్చి24 :** వైసీపీ నేత పెద్దిరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తన కంపెనీకి పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని కోరుతూ ఆయన సతీమణి పేరిట దాఖలు చేసిన పిటిషన్‌ను, ఏపీ హైకోర్టులోనే పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది.గత ప్రభుత్వ కాలంలో పి.ఎల్.ఆర్ కంపెనీ ద్వారా చేపట్టిన రోడ్డు పనులకు సంబంధించి బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, ఈ బిల్లులను వెంటనే చెల్లించేలా ఆదేశించాలని సుప్రీంకోర్టును పెద్దిరెడ్డి ఆశ్రయించారు. అయితే, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు నేరుగా జోక్యం చేసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం, ఈ అంశంపై ముందుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. దీనిపై పెద్దిరెడ్డి తరపు న్యాయవాదులు ఇప్పటికే ఏపీ హైకోర్టులో 12 కేసులు దాఖలు చేసినట్లు సుప్రీంకోర్టుకు వివరించారు. అయినప్పటికీ, హైకోర్టు పరిధిలోనే ఈ అంశం పరిష్కారం కావాలని ధర్మాసనం స్పష్టంచేసింది.

## విజయవాడ హైవేలో ఎలివేటెడ్ కారిడార్

**అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్, మార్చి24 :** రాష్ట్రంలో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధికా ప్రాధాన్యం ఇస్తోందని ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తర్వాత డీపీఆర్ తయారు చేస్తారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ట్రాఫిక్ రద్దీగా ఉందని, రామోజీ ఫిల్మ్ సిటీ దాటిన తర్వాత ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో.. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై నారాయణరెడ్డి ప్రశ్నించారు. తన నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ దాటిన తర్వాత పనామా వద్ద ఫ్లై ఓవర్ మంజూరు చేయించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. విజయవాడకు రెండు, మూడు గంటల్లో చేరే విధంగా.. డబుల్‌డెక్కర్ రోడ్డును మంజూరు చేయించుకున్నామన్నారు.

## అంబేడ్కర్ ఓవర్సీస్ పథకంతో 2వేల మందికి లబ్ది

**అసెంబ్లీలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వెల్లడి**

**హైదరాబాద్, మార్చి24** విదేశీ విద్య ఉపకార వేతనాల పథకాన్ని ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. 2023 నుంచి ఇప్పటి వరకు అంబేడ్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా సుమారు 2వేల మంది విద్యార్థులకు విదేశీ విద్య ద్వారా ఉపకార వేతనాలు చెల్లించామని చెప్పారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. దీనికోసం ఇప్పటి వరకు రూ.607 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. విదేశాల్లో చదువుకునే వారికి ఈ పథకం కింద నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వమే ఫీజు చెల్లిస్తుందని చెప్పారు. అంతకుముందు కేటీఆర్ మాట్లాడుతూ 2025 అక్టోబర్‌లో విదేశీ విద్య ఉపకార వేతనాలు ఇస్తామని చెప్పినా ఇవ్వలేదన్నారు. విదేశాలకు వెళ్లిన విద్యార్థులు దీనికోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. అక్కడ ఫీజులు కట్టలేక.. ఇక్కడికి రాలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం దీన్ని ప్రాధాన్య అంశంగా తీసుకుని అమలు చేయాలని కోరారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ విదేశీ విద్య ఉపకార వేతనాలు ఎస్సీ వర్గాలకే మేలు చేస్తాయన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ఎ÷-లాన్‌ను వంద శాతం అమలు చేయాలని.. దీంతో ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ఇప్పటి వరకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయలేదని.. కోనేరు రంగారావు సిఫార్సులను అమలు చేయడం లేదన్నారు. మాల, మాదిగలకు వేర్వేరు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పినా.. ఇప్పటి వరకు దానికి సంబంధించిన విధి విధానాలు రూపొందించలేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

## సిఎం చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ

**అమరావతిలో ఫిలిం సిటీ వ్యవహారాలపై చర్చ**

**అమరావతి, మార్చి24 :** అమరావతిలో త్వరలోనే ఏపీలో భారీ సినీ స్టూడియోలు లేదా అంతర్జాతీయ స్థాయి ఫిలిం సిటీ నిర్మాణంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం కనిపిస్తోంది. మంగళవారం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సంజయ్ దత్ బృందం నేరుగా వెలగపూడిలోని సచివాలయానికి వెళ్లి ముఖ్యమంత్రిని కలిశారు. గత ఫిబ్రవరిలో ముంబై వేదికగా మంత్రి నారా లోకేశ్‌తో జరిగిన చర్చల కొనసాగింపుగానే ఈ పర్యటన సాగుతున్నట్లు తెలుస్తోంది. సంజయ్ దత్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన ముగ్గురు కీలక ప్రముఖులు ఈ భేటీలో పాల్గొన్నారు. గౌరవ్ దూబే , కునాల్ పటేల్, అనుజ్ కుమార్ వీరిలో ఉన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఒక భారీ ఫిలిం సిటీ లేదా సినిమా హబ్ అవసరం ఎంతైనా ఉంది. గతంలో లోకేశ్‌తో జరిగిన భేటీలో సంజయ్ దత్ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. ఈ ఫిలిం సిటీని అమరావతి పరిసరాల్లో లేదా విశాఖపట్నంలో ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. సినిమా షూటింగ్‌ల కోసం ఏపీని ఒక గమ్యస్థానంగా మార్చడానికి ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, మౌలిక సదుపాయాలపై సీఎం చంద్రబాబు సంజయ్ దత్ బృందానికి వివరించినట్లు తెలుస్తోంది. ఏపీలో సినిమా ఇండస్ట్రీకి అవసరమైన లొకేషన్లు పుష్కలంగా ఉన్నాయి. సంజయ్ దత్ వంటి అగ్ర నటులు ఇక్కడ స్టూడియోలు లేదా ఫిలిం సిటీలను నిర్మిస్తే స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది.

# బోధన్‌లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్

- **మౌలిక సదుపాయాల మెరుగుదలకు చర్యలు తీసుకుంటాం**
- **ఓ.పీ సేవలను మరింతగా పెంపొందించాలని ఆదేశం**

బోధన్:మార్చి 24 : జన సంఘర్షణ

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలోని అవుట్ పేషంట్ బ్లాక్, కాన్పుల విభాగం, ఇమ్యూనైజేషన్ గది, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, ఇతర విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణను, శిథిలావస్థకు చేరిన ఐసోలేషన్ వార్డు భవనాన్ని పరిశీలన జరిపారు. అనంతరం జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్ తో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా ఆసుపత్రిని అనునిత్యం ఎంతమంది రోగులు సందర్శిస్తున్నారు, ఎక్కువగా ఎలాంటి వ్యాధులకు సంబంధించిన చికిత్సల కోసం వస్తున్నారు అని ఆరా తీశారు. ఆసుపత్రిలో నెలకొని ఉన్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఒకే గైనకాలజిస్టు డాక్టరు సేవలు అందుబాటులో ఉన్నందున మరో గైనకాలజిస్టును నియమించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఇతర మౌలిక సదుపాయాల మెరుగుదలకు సైతం చొరవ చూపుతానని అన్నారు. అయితే రోగులకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. ముఖ్యంగా అవుట్ పేషంట్ రోగులకు అందిస్తున్న సేవలను మరింతగా పెంపొందించాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రస్తుత వేసవి సీజన్ లో ఫుడ్ పాయిజనింగ్, డీహైడ్రేషన్ వంటి కేసులు ఎక్కువగా వచ్చే ఆస్కారం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. అవసరమైన మౌలిక



సదుపాయాలను, వైద్యులను, సిబ్బందిని సమకూరుస్తామని, అయినా కూడా వైద్య సేవలలో లోపాలు ఉంటే ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. తాను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు జరుపుతానని, నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. సాధ్యమైనంత వరకు అన్ని రకాల ఆరోగ్య సేవలను స్థానికంగానే అందించాలని, అత్యవసరం అయితేనే నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలని సూచించారు.

# రుద్రూర్ మండల కేంద్రంలో భారీ రోడ్డు ప్రమాదం

- **సంఘటన స్థలాన్ని పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్**
- **క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ**
- **మంగళవారం ఉదయం 11 : 15 నిమిషాల సమయంలో రుద్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జె.ఎం.సీ కాలనీ వద్ద లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు**

బోధన్ :మార్చి 24 జన సంఘర్షణ

బోధన్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు టీజీ 16 జెడ్ 0102 నంబరు ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న లారీ నెంబర్ టీఎస్ 22 టి 3348 గల లారీని అతివేగంగా బస్సు ఢీ కొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న 18 మందికి గాయాలయ్యాయి. హుటాహుటిన నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్., సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రి బోధన్‌కు



తరలించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అనంతరం సంఘటనకు సంబంధించినటువంటి పూర్తి వివరాలను తెలుసుకొని రోడ్డు ప్రమాదంలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు రోడ్ స్టాపర్లు, రోడ్డు డివైడర్లు ఏ విధంగా ఏర్పాటు చేయాలో సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ట్రాఫిక్‌ను నియంత్రించి వాహనాలను జెసిబి సహాయంతో పక్కకు తరలించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి బోధన్ అత్యవసర వైద్య సేవలు అందించడం జరుగుతుంది. మెరుగైన వైద్య సేవల కోసము క్షతగాత్రులను నిజామాబాదు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బోధన్ ఎసిపి పి.శ్రీనివాస్ , బోధన్ రూరల్ సీఐ విజయబాబు, రుద్రూర్ ఎస్సై సాయన్న, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, ఆర్టీసీ సిబ్బంది వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కుర్నాపల్లి ఎల్లమ్మ ఆలయంలో ఘనంగా రేణుక అమ్మవారి కళ్యాణం మహోత్సవం

ఎడపల్లి : మార్చ్ 24 ( జన సంఘర్షణ)

ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక అమ్మవారి కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించి అనంతరం అమ్మవారి కళ్యాణ





కార్యక్రమాన్ని కన్నుల పండువగా చేపట్టారు. గత వారం రోజులుగా ఆలయ ప్రాంగణంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలు, పూజా కార్యక్రమాలు జరుగుతూ భక్తులను ఆకట్టుకున్నాయి. కుర్నాపల్లి ఎల్లమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడగా, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గ్రామ గౌడ సంఘం నాయకులు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, మార్చి 17వ తేదీ నుంచి కొనసాగుతున్న కార్యక్రమాలు ఎంతో ఆధ్యాత్మిక వాతావరణంలో సంతోషంగా నిర్వహించామని, ఆలయ నిర్మాణం, కళ్యాణ మహోత్సవం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రేణుక అమ్మవారి కళ్యాణం స్థానిక గ్రామస్థుల్లో భక్తి ఉత్సాహాన్ని నింపింది అని తెలిపారు...ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి మండలానికి 24 హైమ్యాక్స్ సెంట్రల్ లైట్లు మంజూరు

- **ఎమ్మెల్యే రామదాస్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ మేదరి టోనీ**

ఖమ్మం సింగరేణి ప్రతినిధి:( జన సంఘర్షణ )

సింగరేణి మండల అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడింది. వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవతో సీఎస్ఆర్ నిధుల ద్వారా మండలానికి మొత్తం 24 హైమ్యాక్స్ సెంట్రల్ లైట్లు మంజూరు చేయించారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలపై ఆయన చూపుతున్న శ్రద్ధకు ఇది మరో ఉదాహరణగా నిలిచింది. ఈ హైమ్యాక్స్ లైట్ల ఏర్పాటు వల్ల గ్రామాల్లో రాత్రి సమయంలో వెలుతురు గణనీయంగా పెరుగుతుంది. ముఖ్యంగా చీకటి ప్రాంతాలు, ప్రధాన రహదారులు, కూడళ్లు, ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో ఈ లైట్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు సౌకర్యం కలగనుంది. రాత్రి వేళల్లో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు సురక్షితంగా సంచరించేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. అలాగే గ్రామాల్లో జరిగే చోరీలు, అనుచిత ఘటనలు తగ్గే అవకాశం ఉందని, రాత్రి సమయంలో అప్రమత్తత పెరగడంతో భద్రత మరింత బలపడుతుందని స్థానికులు చెబుతున్నారు. రైతులు, కూలీలు తమ పనులు ముగించుకుని ఇంటికి చేరే సమయంలో కూడా ఈ లైట్లు ఎంతో సహాయకారిగా ఉంటాయి. ఈ సందర్భంగా సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ) ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మండల అభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న చొరవ ప్రశంసనీయమని, ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. మండల ప్రజలు కూడా ఈ నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. గ్రామాల అభివృద్ధి, భద్రత, మౌలిక వసతుల పెంపు కోసం ఇలాంటి చర్యలు మరింతగా చేపట్టాలని కోరుతున్నారు. సింగరేణి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రజాప్రతినిధులు ముందుకు రావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రభుత్వం-ప్రజాప్రతినిధుల సమన్వయంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడితే మండలం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





| S.No | Mandal Name | Gram Panchayathi | Units | E |
|---|---|---|---|---|
| 1 | Singareni | Appaigudem | 01 | 1, |
| 2 | Singareni | Baajumallaigudem | 01 | 1, |
| 3 | Singareni | Gandhinagar | 01 | 1, |
| 4 | Singareni | Bhagyanagar Thanda | 01 | 1, |
| 5 | Singareni | Mekalathanda | 01 | 1, |
| 6 | Singareni | Cheemalapadu | 01 | 1, |
| 7 | Singareni | Chinnamadampally | 01 | 1, |
| 8 | Singareni | Rottamakurevu | 01 | 1, |
| 9 | Singareni | Gadepadu | 01 | 1, |
| 10 | Singareni | Gate Karepalli | 01 | 1, |
| 11 | Singareni | Gate Relakayalapally | 01 | 1, |
| 12 | Singareni | Gumpellagudem | 01 | 1, |
| 13 | Singareni | Jaithram Thanda | 01 | 1, |
| 14 | Singareni | Kotha Kamalapuram | 01 | 1, |
| 15 | Singareni | Madharam | 01 | 1, |
| 16 | Singareni | Manikyaram | 01 | 1, |
| 17 | Singareni | Relakayalapally | 01 | 1, |
| 18 | Singareni | Seetharampuram | 01 | 1, |
| 19 | Singareni | Singareni | 02 | 1, |
| 20 | Singareni | Surya Thanda | 01 | 1, |
| 21 | Singareni | Tekula Gudem | 01 | 1, |
| 22 | Singareni | Thoditalgudem | 01 | 1, |
| 23 | Singareni | Usirikayalapalli | 01 | 1, |
| 24 | Singareni | Venkataya Thanda | 01 | 1, |
| 25 | Singareni | Vishwanadhapally | 01 | 1, |
| 26 | Singareni | Yarrabodu | 01 | 1, |

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

తాడ్వాయి.మార్చ్24 (జనసంఘర్షణ)



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం తాడ్వాయి ప్రభుత్వ పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తాడ్వాయి ఎస్సై నరేష్ తెలియజేశారు. సైబర్ నేరాలు, సైబర్ మోసాల నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఆయన తెలియజేస్తూ, ఎక్కువగా మోసపోయే సైబర్ ప్రకటనల గురించి ఆయన తెలియజేస్తూ తక్షణ రుణ మోసాలు, ఆన్‌లైన్ పార్ట్ టైమ్ జాబ్ మోసాలు, సోషల్ మీడియా మోసాలు, బ్యాంక్ ఏపీకే లింకులు, ఫైల్ స్కామ్‌లు, డిజిటల్ అరెస్టు మోసాలు, వేషధారణ మోసాలు, వ్యాపార పెట్టుబడి మోసాలు క్రెడిట్, డెబిట్ కార్డ్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని తగుజాగ్రత్తగా ఉండాలని ఆయన తెలియజేస్తూ ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులతో మాట్లాడే సమయంలో, వ్యక్తిగత లేదా ఆర్థిక వివరాలను తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని అనుమానాస్పద అనిపిస్తే వెంటనే . 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఫోన్ చేయాలని లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు సైబర్ స్పెషల్ పోలీస్ బృందం తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తుల దారుల సంస్థ ద్వారా అధిక లాభాలు

తాడ్వాయి.మార్చ్24 (జనసంఘర్షణ)



మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎఫ్‌ఫివో ఉన్నతాధికారి శివాని ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తూ రైతుల సభ్యత్వాలు నమోదు చేసుకోవడం జరిగిందని ఆమె తెలియజేస్తూ రైతు ఉత్పత్తిదారుల సంస్థల ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు లభిస్తాయి. దళారిలు మధ్యవర్తులు లేకుండా నేరుగా పంటను విక్రయించడం ద్వారా ఎక్కువ లాభం మంచి ధర పొందుతారు. నీ సామూహిక మార్కెటింగ్, సాంకేతిక పరిజ్ఞానం, నిల్వ సౌకర్యాలు బ్యాంక్ రుణాలను సులభంగా పొందడంలో సహాయపడి, రైతుల ఆదాయాన్ని పెంచుతాయినీ ఆమె తెలియజేశారు. ఎఫ్‌ఫివో ద్వారా రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలో రైతులు భాగస్వాములు కావాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, గడిల రాజశేఖర్ రావు, వార్డు సభ్యులు ఏనుగు సంజీవ రెడ్డి, రైతులు షేరు బద్దం చంద్రారెడ్డి, రమేష్ రావు, ఏనుగు, నరసింహారెడ్డి కుమ్మరి, జగన్, విట్టల్ రావు, ప్రభాకర్ రావు, చాకలి రాజయ్య, కుమ్మరి చిరంజీవి, సొసైటీ నర్సింలు, రైతన్నలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డా. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలి

- **ఎం.ఆర్. పీ.యస్ రాష్ట్ర నాయకులు కాదేపురం గంగారాం**

బీర్కూర్ :మార్చ్ 24 (జనసంఘర్షణ)



మండలంలోని బరంగ్ ఏడ్గి గ్రామంలో భారత దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త, స్వతంత్ర సమరయోధులు డా. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(మాదిగ దండోరా) రాష్ట్ర నాయకులు కాదేపురం గంగారాం అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో ఈ విషయమై గ్రామ సర్పంచ్ రెంజర్ల అనీల్‌కు మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఏప్రిల్ 5వ తేదీన జరిగే అయన జయంతి ఉత్సవ వేడుకలను బరంగ్ ఏడ్గి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఆ రోజున అయన విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాచకొండ బాలయ్య, అన్నం అనీల్, లక్కపల్లి హన్మాండ్లు, మాజీ ఎంపీటీసీ బోయి లాలయ్య, నాయకులు బోయి లాలయ్య, రాచకొండ గంగారాం, బోయి చిన్న సాయిలు, టేకుర్ల గంగారాం, రాచకొండ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం..

ఎల్లారెడ్డి.మార్చ్24 (జనసంఘర్షణ)



మండలంలోని తిమ్మారెడ్డి గ్రామంలో మహిళా సమాఖ్య భవనానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించినందుకు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మంగళవారం గ్రామానికి చెందిన మహిళలు ఎమ్మెల్యే చిత్రపటం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డితోపాటు గ్రామానికి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.

# 5.45 లక్షలకు పలికిన త్తైబజార్ వేలం

బిక్కనూరు: మార్చ్24 (జనసంఘర్షణ)



గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ ఆధ్వర్యంలో త్తైబజార్ వేలం 2026-27 సంవత్సరమునకు నిర్వహించారు. త్తైబజార్ వేలంలో పలువురు వ్యాపారులు వేలం దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేశారు. పోటా పోటీగా వేలం పాట కొనసాగింది. ఇట్టి వేలంలో వారంతపు సంతకు ఐదు లక్షల నలభై ఐదు వేల రూపాయలకు మండల కేంద్రానికి చెందిన గజ్జె వేణు వేలంలో దక్కించుకున్నారు. వారంతపు సంత మాత్రమే పూర్తయిందని, ఇంకా రోజువారి సంత ప్రభుత్వ నిర్ణయించిన ధర రానందున వాయిదా పడిందని గ్రామపంచాయతీ కార్యనిర్వాహణాధికారి మహేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారి మహేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ, ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు, వ్యాపారస్తులు పాల్గొన్నవారు.

# బిఆర్ఎస్వి యువజన నాయకుల బిఆర్ఎస్వి యువజన నాయకుల ముందస్తు అరెస్టులు అక్రమం

❑ కాసాని హరిప్రసాద్ యాదవ్

భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందు ప్రతినిధి: ( జన సంఘర్షణ)

విద్యార్థి ఉద్యమాలను అణిచివేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు అరెస్టులకు పాల్పడటం అక్రమమని బిఆర్ఎస్వి ఇల్లందు నియోజకవర్గ ఇంఛార్జ్ కాసాని హరిప్రసాద్ యాదవ్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను పూర్తిగా వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిరసనగా, బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు రేపు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు విద్యార్థి, యువజన నాయకులు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో కాసాని హరిప్రసాద్ యాదవ్, భూక్య సురేష్, బిపిన్ రాథోడ్, గౌస్ పాషా, సత్తాల హరికృష్ణ, గిన్నారపు రాజేష్, చాంద్ పాషా తదితరులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ చర్యలు ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని, ఇలాంటి అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను అణచివేయలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వం వాటిని హరించడం దురదృష్టకరమని విమర్శించారు. ఇలాంటి చర్యలను వెంటనే నిలిపివేయాలని, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని బిఆర్ఎస్వి నాయకులు డిమాండ్ చేశారు.



**ముందస్తు అరెస్టులు అక్రమం: కాసాని హరిప్రసాద్ యాదవ్.**

ఇల్లందు, అక్షిత మీడియా: విద్యార్థి ఉద్యమాలను అణిచివేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు అరెస్టులకు పాల్పడటం అక్రమమని బిఆర్ఎస్వి ఇల్లందు నియోజకవర్గ ఇంఛార్జ్ కాసాని హరిప్రసాద్ యాదవ్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను పూర్తిగా వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిరసనగా, బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు రేపు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు విద్యార్థి, యువజన నాయకులు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో కాసాని హరిప్రసాద్ యాదవ్, భూక్య సురేష్, బిపిన్ రాథోడ్, గౌస్ పాషా, సత్తాల హరికృష్ణ, గిన్నారపు రాజేష్, చాంద్ పాషా తదితరులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ చర్యలు ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని, ఇలాంటి అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను అణచివేయలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వం వాటిని హరించడం దురదృష్టకరమని విమర్శించారు. ఇలాంటి చర్యలను వెంటనే నిలిపివేయాలని, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని బిఆర్ఎస్వి నాయకులు డిమాండ్ చేశారు.

# మైసూరు 'అన్సిర్డ్'లో చిత్తూరు జిల్లా అధికారులకు శిక్షణ

❑ క్షేత్రస్థాయిలో కర్ణాటక అభివృద్ధి పథకాల పరిశీలన



పలమనేరు, మార్చి 24 ( జన సంఘర్షణ) :

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లాకు చెందిన పలువురు అధికారులకు కర్ణాటకలోని మైసూరులో గల అబ్దుల్ నజీర్ సాబ్ స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ ( అన్సిర్డ్ ) నందు ప్రత్యేక శిక్షణ, ఎక్స్‌పోజర్ విజిట్ నిర్వహిస్తున్నారు. చిత్తూరు జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ రవికుమార్ నాయుడు ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులు కర్ణాటకలోని స్థానిక సంస్థలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. కర్ణాటక రాష్టం,తూముకూరు జిల్లా, కునిగల్ తాలూకాలోని యాడియూరు గ్రామ పంచాయతీని సందర్శించి, అక్కడ అమలవుతున్న ఉత్తమ పనితీరు (బెస్ట్ ప్రాక్టీసెస్)ను అధికారులు అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా బైరెడిపల్లి ఏఓ ఆనందబాబు మాట్లాడుతూ... మన రాష్ట్రంలోని టెక్నాలజీ అడాప్షన్ పథకాలలోని మెరుగైన విధానాలను అక్కడి వారితో పంచుకుంటూనే, అక్కడ ఉన్న మంచి పద్ధతులను మన వద్ద అన్వయించుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. పరిశుభ్రమైన, కాలుష్య రహిత గ్రామాల నిర్మాణం, అధికార వికేంద్రీకరణ, అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా స్థానిక పాలనను బలోపేతం చేయడమే ఈ శిక్షణ ప్రధాన లక్ష్యం. శ్రీకాళహస్తి ప్రభుత్వ శిక్షణా కేంద్రం సమన్వయంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు పరిపాలనాధికారులు (ఏఓ), మండల స్వర్ణ గ్రామ అధికారులు పాల్గొన్నారు. పరిపాలనాధికారులు ఆనందబాబు (బైరెడిపల్లి), జగదీశ్వర్ (కలకడ), గౌరీ (టూరిజం), రెడెమ్మ (పుంగనూరు), వినోద (పలమనేరు), సతీష్ (చిన్నగొట్టిగల్లు). మండల స్వర్ణ గ్రామ అధికారులు భాస్కర్ నాయుడు (చిత్తూరు), నిరంజన్ రెడ్డి (వెదురుకుప్పం), ఖాదర్ షరీఫ్ (గంగవరం), యుగంధర్ (పలమనేరు), సౌజన్య (కార్వేటినగరం) తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో షష్టి పూజలు

కార్వేటినగరం మార్చ్ 24 ( జన సంఘర్షణ):


కార్వేటినగరం లో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరి నీళ్లతో అభిషేకించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్వి అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలను ఆదర్శంగా తీర్చి దిద్దుతున్న ప్రధానోపాధ్యాయుని తీరు అభినందనీయం

ఎడపల్లి :మార్చ్ 24( జన సంఘర్షణ )

ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం సర్పంచ్ సుంచనకోట అనురాధ రాధా కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కంబాక్స్ బాక్సులను అందజేశారు. తన తండ్రి కీర్తిశేషులు సుంచనకోట కిష్ట గౌడ్ జ్ఞాపకార్థం విద్యార్థులకు కంబాక్స్ బాక్సులను అందజేసి చదువులలో చక్కగా రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వర్ధాగౌడ్ పాలకవర్గం సభ్యులు తాహర్, క్రాంతి కుమార్, గ్రామ పెద్దలు గ్రామ పెద్దలు తాళ్ళ విజయ్ కుమార్ గౌడ్, పారుపల్లి నర్సింలు, శ్రీనివాస్ గౌడ్, మిద్దె చిన్నయ్య, బండారు లక్ష్మణ్, మాదాస్తు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.




## స్టార్ 9 టీవి ఛానల్ క్రిష్ణ మోహన్‌కు జగ్గయ్య వంశీ అవార్డు...

హైదరాబాద్ సిటిబ్యూరో /మార్చ్ 24 ( జనసంఘర్షణ )



విధ కార్యక్రమాలు లో వ్యాఖ్యానంలో తనదైన శైలిలో శ్రోతలను రంజింప చేసే కృష్ణ మోహన్ కుప్పాను నూతన తెలుగు సంవత్సర ఉగాది పురస్కరించుకుని త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై వంశీ ఆర్ట్స్ థియేటర్స్ నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో వంశీ సీల్ వెల్ వ్యాఖ్యాన రత్న అవార్డు తో సత్కరించారు. కృష్ణ మోహన్ అమెరికా లోని బోస్టన్ నగరం స్టార్ 9 టివి చానెల్ లో స్పెషల్ కరెస్పాండెంట్‌గా పని చేస్తున్నారు.

## హల్దా గ్రామ చెరువులో మునిగి వ్యక్తి మృతి

కుబీర్, మార్చ్24 జన సంఘర్షణ

హల్దా గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కరోడే మారుతి (40), తండ్రి ఖాండూ, ఆదివాసీ (ఎస్టీ), వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నాడు. మధ్యాహ్న సమయంలో గ్రామ చెరువులో చేపలు పట్టడానికి దిగిన ఆయనకు చెరువు లోతు తెలియకపోవడంతో అనుకోకుండా మునిగి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అధికారులు మృతదేహాన్ని వెలికితీసి పోస్ట్‌మార్టం నిమిత్తం భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## సీఎం సతీమణి నారా భువనేశ్వరికి కుప్పంలో ఘన స్వాగతం

కుప్పం,మార్చ్ 24 ( జన సంఘర్షణ):



రాష్ట్ర ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరికి కుప్పంలో టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కుప్పం నియోజక వర్గంలో నాలుగు రోజుల పర్యటన నిమిత్తం నారా భువనేశ్వరి సోమవారం రాత్రి బెంగళూరు విమానాశ్రయానికి చేరు కున్నారు. బెంగళూరు నుండి రోడ్డు మార్గం ద్వారా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలోని సొంత ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గ పరిధిలోని నలుమూలల నుండి తెలుగుదేశం పార్టీ యంత్రాంగం తరలివచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ సలహా మండలి పొలిటికల్ చైర్మన్ కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు గౌని వారి శ్రీనివాసులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మునిరత్నం, సురేష్ బాబు, శాంతిపురం మండల నాయకులు నందిగం ఉదయ్ కుమార్ నాయుడు, విజయరామరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

పలమనేరు, మార్చి 24 ( జన సంఘర్షణ) :




క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, క్షయ వ్యాధిని అంతమొందించడం సాధ్యమని క్షయ వ్యాధిలేని సమాజాన్ని నిర్మించడమే మన లక్ష్యమని వైద్యాధికారులు సుబ్రహ్మణ్యం, సురేఖ అన్నారు. ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా పలమనేరు మున్సిపల్ పరిధిలోని పాతపేట, కాకతోపు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది మంగళవారం క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న క్షయ వ్యాధిని నిర్మూలించాలని నినాదాలు చేస్తూ వీధుల్లో అవగహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ.. క్షయ వ్యాధిగ్రస్తులకు దూరంగా ఉండాలన్నారు. ఈ వ్యాధి సోకిన వారు దగ్గినా, తుమ్మినా గాలి ద్వారా ఇతరులకు వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. నిరంతరంగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, అలసట, రాత్రివేళ చెమట వంటివి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలమనేరు సబ్ యూనిట్ అధికారి జయశంకర్ ఏఎన్ఎంలు కుసుమ కుమారి, సుజాత, నాజీమ, పార్వతి, హారతి ఆశాలు భార్గవి, మంజుల, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ

కార్వేటినగరం : మార్చ్ 24 ( జన సంఘర్షణ)

కార్వేటి నగరంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఉన్న" క్షయ వ్యాధి దినోత్సవం" సందర్భంగా రోగులకు పండ్లు, స్వీట్లు, బిస్కెట్లను కార్వేటి నగరం ఉన్న శ్రీ అల్లూరి సీతారామరాజు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నడింపల్లి యువ రాజు ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మంచి మంచి ఆహారం తీసుకుంటే క్షయ వ్యాధి రాకుండా అరికట్టవచన్నారు.ప్రతి ఒక్కరు ప్రతి 45నిముషాలు నడకను అలవాటు చేసుకుంటే బీపీ, షుగర్, అరికట్టవచ్చన్నారు. అందరికి సర్వరోగానివారిని "నడక" మాత్రమే, నడవండి! నడిపించండి!! ఆరోగ్యముగా ఉండండి!!!ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి నడింపల్లి రోహిత్, కోశాధికారిగా వార్తల లక్ష్మయ్య యాదవ్, కమిటీ సభ్యులు మేళం ముని యాదవ్, కొండూరు దొరస్వామి రాజు , నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# 1000 కోట్లతో పాలి హౌస్ పరిశ్రమ...

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్
- ఎస్ఆర్ పురం మండలంలో 400 ఎకరాల్లో పాలి హౌస్ పరిశ్రమ ఏర్పాటు చేస్తాం.. పాలిహౌస్ చైర్మన్ షబ్బీర్



**ఎస్ఆర్ పురం జనసంఘర్షణ:** ఎస్ఆర్ పురం మండలం పాతపాలెం రెవిన్యూ జిఎంఆర్ పురం రెవిన్యూ లో పాలి హౌస్ పరిశ్రమ నిర్మాణానికి స్థలాన్ని పాలిహౌస్ చైర్మన్ సబీర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ట్రైనింగ్ కలెక్టర్ నరేంద్ర పటల్ ఆర్డీవో శ్రీనివాసులు పరిశీలించారు.. అలాగే పాలీహౌస్ కు సుమారు 400 ఎకరాల భూమి అవసరం ఈ పరిశ్రమ నిర్మిస్తే ఈ పాలి హౌస్ పరిశ్రమలో సుమారు 2000 మందికి ఉపాధి కల్పిస్తాం.. అలాగే పరిశ్రమ పక్కనే చిత్తూరు తర్చూరు ఎక్స్ప్రెస్ హైవే ఉండడం పరిశ్రమకు మంచి పరిణామం అని పాలీహౌస్ షబ్బీర్ చైర్మన్ తెలిపారు. అలాగే గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో మరో పరిశ్రమ పరిశ్రమ కూడా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు ఈ పరిశ్రమ సుమారు ఈ కార్యక్రమంలో ఏ పి ఐ ఐ సి జెడ్ ఎం సుబ్బారావు, తాసిల్దార్ లోకనాథ్ పిల్లై, ఎంపీడీవో వనజ విఆర్ఓ చంద్రబాబు, ఎస్ ఆర్ పురం మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు పాలసముద్రం మండల అధ్యక్షుడు తాళ్లూరి శివ పెనుమూరు మండల అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు, టిడిపి యువ నేత హరీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటాచలం టిడిపి సీనియర్ నాయకుడు రాజశేఖర్ నాయుడు, యాదవ్ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, జలంధర్ నాయుడు సహకార సంఘం చైర్మన్ నిరంజన్ రెడ్డి మాజీ సర్పంచ్ కుప్పయ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పూర్ణిమ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి తోటి మురళి,బాలాజీ నాయుడు మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు సుబ్రహ్మణ్యం నాయుడు, జనసేన మండల ఉపాధ్యక్షుడు చందు, రాంరెడ్డి గజేంద్ర, మాధవ నాయుడు బాలాజీ, లోకేష్ కుప్పయ్య, డీలర్ల ప్రెసిడెంట్ జయరాం నాయుడు జయరాజ్ పాల్గొన్నారు.

# పలమనేరు మున్సిపల్ ఖజానాకు గండి

- అధికారుల 'గోప్యత' వెనుక అసలు కథేంటి?




**చిత్తూరు , మార్చి 24 జనసంఘర్షణ:** పలమనేరు మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయాన్ని అధికారులే నీరుగారుస్తున్నారా? పారదర్శకత మచ్చుకైనా కనిపించని రీతిలో వేలం పాటల ప్రక్రియను నిర్వహించి, ఎవరికో లబ్ధి చేకూర్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారా? ఇప్పుడు పట్టణంలో వినిపిస్తున్న ప్రధాన ప్రశ్న ఇదే. పలమనేరు పురపాలక సంఘ పరిధిలోని దినసరి మార్కెట్, వారపు సంత, చేపల చెరువులు, చింతచెట్ల లీజుల వేలానికి సంబంధించి మార్చి 12నే గెజిట్ విడుదలైనప్పటికీ, దానిని ఎవరికీ తెలియకుండా దాచడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటి? నేడు ఉదయం 11 గంటలకు వేలం అని చెబుతూ, కనీసం రెండు రోజుల ముందుగా విస్తృత ప్రచారం కల్పించాలి. కానీ, వేలం జరగడానికి కేవలం కొన్ని గంటల ముందు వివరాలు వెల్లడించడం వెనుక అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు, వ్యాపారస్తులకు సమాచారం ఇవ్వకపోవడం ముమ్మాటికీ మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టడమే. వేలం గురించి ముందే తెలిస్తే ఎక్కువ మంది పాల్గొంటారు, పోటీ పెరిగి మున్సిపాలిటీకి భారీ ఆదాయం వస్తుంది. సమాచారాన్ని గోప్యంగా ఉంచడం ద్వారా, తమకు అనుకూలమైన కొద్దిమంది వ్యక్తులు మాత్రమే పాల్గొనేలా చేసి, తక్కువ ధరకే లీజులను దక్కించుకునేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారా? మున్సిపాలిటీ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాల్సిన అధికారి, వేలం ప్రక్రియను 'అజ్ఞాతంగా' నిర్వహించడం ద్వారా ఎవరికి మేలు చేస్తున్నారు? ఇది బాధ్యతారాహిత్యం కాదా?ఈ వేలం ప్రక్రియ పూర్తిగా అపారదర్శకంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, పారదర్శకతతో వేలం జరిగేలా చూడాలని కోరుతున్నారు.

# మార్చి 31, ఏప్రిల్ 01 తేదీల్లో తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి

- తుంబురు తీర్థ ముక్కోటికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు.



**తిరుమల/ మార్చి 24 జనసంఘర్షణ:** తిరుమల శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి మార్చి 31, ఏప్రిల్ 01 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో భక్తుల కోసం చేయాల్సిన ఏర్పాట్లపై తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశ మందిరంలో సోమవారం టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలోని ముఖ్యాంశాలు:భక్తుల భద్రత దృష్ట్యా తుంబురు తీర్థానికి మార్చి 31న, ఏప్రిల్ 1వ తారీఖులలో ఉదయం 6 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారు.పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, త్రాగునీటిని 100 మంది శ్రీవారి సేవకులు ద్వారా పంపిణీ చేస్తారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, మందులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచనున్నారు.తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉండటంతో వృద్ధులకు, 12 ఏళ్లలోపు చిన్నారులకు, దీర్ఘవ్యాధిగ్రస్తులకు, గుండె, శ్వాస కోస సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతి లేదు.భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టెలు తీసుకురాకూడదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. పోలీసుశాఖ, అటవీశాఖ, టీటీడీ విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. తీర్థానికి వెళ్లే మార్గంలో సూచి బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని గోగర్భం డ్యామ్ సర్కిల్ నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తారు. ప్రైవేట్ వాహనాలకు అనుమతి ఉండదు.ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని సహకరించాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేయడమైనది.

# తమిళ జాలర్ల అక్రమ చొరబాటు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు జిల్లా- జనసంఘర్షణ:** సముద్రంలో గస్తీ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు దిశగా చర్యలు. తమిళ జాలర్లు ఆంధ్ర తీరానికి రాకుండా పటిష్ట చర్యలు. తీర ప్రాంత మత్స్యకారులకు ప్రభుత్వం అండగా వుంటుంది. కలక్టరేట్ లో జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఆంధ్ర ప్రాంత సముద్ర జలాలలో చొరబడి చేపల వేట సాగించే తమిళ జాలర్ల అక్రమాలకు శాశ్వతంగా చెక్ పెట్టాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కలక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో మంత్రులు, జిల్లా శాసనసభ్యులు, పోలీసు, ఫిషరీస్ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తీర ప్రాంత మత్స్యకార సమస్యలపై స్పందించారు. జువ్వలదిన్నె సంఘటన జరిగాక నెలకొన్న అపోహలు తొలగించి ప్రభుత్వం అండగా వుందన్న సందేశాన్ని చేరవేయడం ద్వారా మత్స్యకారులలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. తెలుగుదేశం పార్టీకి అండగా ఉండే మత్స్యకారులకు ప్రభుత్వం తోడుగా వుంటుందని ఆమె పేర్కొన్నారు. ఏప్రిల్ 15 నుండి 2 నెలలపాటు వేట నిషేధం అమల్లోకి నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వంతో సంప్రదించి ఇరు రాష్ట్రాల మత్స్యకారుల పెద్దలను సమన్వయం చేసుకొని అక్రమ చేపల వేట సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రులు ఎన్ ఎం డి ఫరూఖ్, ఆనం రామనారాయణరెడ్డి, కొల్లు రవీంద్ర, రాష్ట్ర ఫిషరీస్ కమీషనర్ రామ్ నాయక్, మారిటైమ్ ఛైర్మెన్ దామచర్ల సత్య, కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ, గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ అజితా వేజెండ్ల, శాసనమండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర, బల్లి కళ్యాణ చక్రవర్తి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి, పాశం సునీల్ కుమార్, నెలవల విజయశ్రీ లు మత్స్యకార సమస్యలపై సుదీర్ఘంగా సమీక్షించారు.




# నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డితో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బేటీ

**నెల్లూరు జిల్లా-జనసంఘర్షణ:**



నేడు తాడేపల్లి పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో ఎమ్మెల్సీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బేటీ అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర నియోజకవర్గంతో పాటు పలు రాజకీయ అంశాలను జగన్మోహన్ రెడ్డికి చంద్రశేఖర్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి పని తీరుని అభినందిస్తూ జగన్మోహన్ రెడ్డి పలు సూచనలు చేయడం జరిగింది. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో నెల్లూరు సిటీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు.

# విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడి చేస్తే కఠిన చర్యలు

- కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి/ జనసంఘర్షణ:** విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. మొండి బకాయిల పన్నుల వసూళ్లలో భాగంగా వసూలుకు వెళ్లిన నగరపాలక సంస్థ సచివాలయ ఉద్యోగి పి.నాగార్జున పై దాడి చేయడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగిపై దాడి చేసిన సి.ఎన్.ప్రింటర్స్ యజమాని వసంత కుమార్ పై పోలీస్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆస్తి పన్ను వడ్డీ పై 50శాతం రాయితీ ప్రకటించింది. ఈ విషయాన్ని అన్ని సచివాలయాల ఉద్యోగులు ప్రజలకు తెలియజేస్తున్నారు. అందులో భాగంగా ప్రకాశం రోడ్డు లోని సి.ఎన్.ప్రింటర్స్ వారు మూడు సంవత్సరాల నుండి 1, 44,658 రూపాయల బకాయి ఉన్నారు. వడ్డీ పై 50 శాతం తగ్గిస్తే 1,25,820 రూపాయలు చెల్లించాలనే విషయాన్ని తెలియబరిచేందుకు మంగళవారం సచివాలయ కార్యదర్శి నాగార్జున ప్రింటర్స్ వద్దకు వెళ్లి వడ్డీ తగ్గింపు తెలియజేశారు. యజమాని వసంత కుమార్, తదితరులు విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన ఉద్యోగి చెప్పిన మాటలు వినకుండా మమ్మల్నే బిల్లు కట్టమంటావా అంటూ దాడి చేశారు. కమిషనర్ కు సమాచారం అందిచడంతో పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయించి, కేసు నమోదు చేయడం జరిగింది. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు.

# వీకోట వ్యవసాయ మార్కెట్ యార్డులో చిత్తూరు ఏడి విచారణ



**వీకోట, మార్చ్ 24 జనసంఘర్షణ:** వీకోట వ్యవసాయ మార్కెట్లో చిత్తూరు ఏడి పరమేశ్వరన్ వ్యాపారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టారు. వ్యాపారులు రైతుల వద్ద నుంచి పది శాతం మేర కమిషన్ ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, టమాటోబాక్సుల్లో తేడాలుఉన్నాయని తూకాలల్లో మోసాలకు పాల్పడుతున్నారని వచ్చిన ఫిర్యాదు పై విచారణ చేపట్టారు. ఇక్కడ రైతులను మోసగించే విధంగా సిండికేట్ వ్యవస్థ లేదని మార్కెట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆయనకు స్పష్టం చేశారు. తూకాల్లో తేడా ఉంటే ఎవరిపైనైనా చర్యలు తీసుకోవచ్చు అన్నారు. కమిషన్ విషయంలో ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, 4 శాతం మాత్రమే రైతుల నుంచి తీసుకోవాలని ఏడి స్పష్టం చేశారు. ధరల విషయంలోనూ డిజిటల్ బోర్డ్ ఏర్పాటు చేస్తామన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ లో కొంతమంది సభ్యులు లేరని వారి సభ్యత్వాన్ని తీసుకునే అంశాలమై వారితో మాట్లాడగా ఈ విషయాన్ని తాము సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అధికారులకు తెలిపారు. అలాగే మంగళవారం ఉదయం వీకోటలో ఇటీవల చోటు చేసుకున్న ఇద్దరు వ్యాపారుల మధ్య ఘర్షణను దురదృష్టకర సంఘటనగా ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి. ఎన్. నాగరాజు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వ్యాపారులు వారి యొక్క సమస్యలను దృష్టిలో ఉంచుకొని తాము వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేశామని దీని ద్వారా రైతులకు ఎలాంటి నష్టం ఉండదన్నారు. వీకోటలో వ్యాపారులు సిండికేట్ గా మారి ధరలను స్థిరీకరిస్తున్నారన్న అంశం పూర్తిగా అవాస్తవమన్నారు. ఇక్కడ వ్యాపారుల మధ్య ధరల్లో పోటీ ఉంటుంది తప్ప ఎన్నడు సిండికేట్ గా మారి రైతులను దోచుకున్న సంఘటనలు చోటు చేసుకోలేదని స్పష్టం చేశారు. వీకోట మార్కెట్ రైతులకు చేదోడు వాదాడుగా ఉండి వ్యాపారం నిర్వహిస్తుంది తప్ప ఎన్నడు రైతులకు నష్టం చేకూర్చే విధంగా నడుచుకున్న దాఖలాలు లేవన్నారు. రైతులు వ్యాపారుల మధ్య స్నేహపూర్వక వాతావరణం లో జరుగుతున్న వ్యాపారాన్ని కొంతమంది కావాలనే పక్కదో పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్కు వెళ్ళిన ఫిర్యాదు పై తాము అసోసియేషన్ లో చర్చించి లోటుపాట్లు ఉంటే సర్దుబాటు చేసుకుంటామన్నారు. ఉగాది రోజున జరిగిన సంభాషణ పై పూర్తిగా విచారం వ్యక్తం చేస్తున్నామని అసోసియేషన్ తరఫున బాధితుడికి బహిరంగంగా క్షమాపణలు తెలిపామన్నారు. ఇరువురు వ్యాపారుల మధ్య జరిగిన అంశంలో అధికారుల ప్రమేయంలేదన్నారు. అసోసియేషన్ లో వారిని తీసుకునే విషయమై సమావేశంలో చర్చించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
బుధవారం
25 మార్చి 2026

# క్షయ వ్యాధితో జాగ్రత్త..




- అవగాహనతోనే నివారణ సాధ్యం!
- చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం

మనుబోలు. మార్చి 24 జనసంఘర్షణ:
ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు, ఆరోగ్య సిబ్బంది ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు.ప్రతి ఏటా లక్షలాది మరణాలు ఈ సందర్భంగా వైద్యాధికారులు డా. ఎం. జ్యోతి, డా. షైక్ ఉమ్మే సల్మా మాట్లాడుతూ..క్షయ (టీబీ) అనేది 'మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని తెలిపారు. మన దేశంలో ఏటా సుమారు 28 నుంచి 30 లక్షల మంది ఈ వ్యాధి బారిన పడుతుండగా, దాదాపు 3 లక్షల మంది ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరమని వారు పేర్కొన్నారు.

**లక్షణాలను గుర్తించండిలా..**
వ్యాధి లక్షణాల గురించి నోడల్ ఆఫీసర్ నల్లబోయిన మస్తానయ్య వివరిస్తూ, కింది లక్షణాలు ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలని సూచించారు: రెండు వారాలకు మించి తగ్గని తీవ్రమైన దగ్గు. ఛాతీలో నొప్పి, దగ్గినప్పుడు రక్తం లేదా కఫం పడటం. అలసట, నీరసం,ఆకలి మందగించడం. బరువు తగ్గడం, రాత్రి వేళల్లో చెమటలు పట్టడం. జ్వరం, చలిగా అనిపించడం. ముఖ్య గమనిక: క్షయ కేవలం ఊపిరితిత్తులకే పరిమితం కాకుండా.. వెన్నెముక, మెదడు, మూత్రపిండాలకు కూడా సోకే ప్రమాదం ఉంది (ఎక్స్‌ట్రా పల్మనరీ టీబీ). ఉచిత పరీక్షలు - మెరుగైన చికిత్స. ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబీ నిర్ధారణకు కఫం పరీక్ష, రక్త పరీక్ష, ఛాతీ ఎక్స్‌రే, సీటీ స్కాన్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. నెల్లూరు, తిరుపతి రుయా ఆసుపత్రుల్లోని పల్మనాలజీ విభాగాల్లో అత్యంత నైపుణ్యం కలిగిన వైద్యులు సేవలు అందిస్తున్నారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
నివారణ మార్గాలు: వైద్యులు సూచించిన విధంగా యాంటీబయాటిక్స్ కోర్సును పూర్తిగా వాడాలి. దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు నోటికి అడ్డంగా రుమాలు లేదా మోచేతిని ఉంచుకోవాలి.
తరచుగా చేతులను శుభ్రం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో గూడూరు టీబీ యూనిట్ అధికారి సురేంద్రరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ గడ్డం నాగేశ్వరరెడ్డి, సూపర్‌వైజర్లు ఎన్. అరుణ, ఐ. ఉమ, ఎంపీ.హెచ్ యో వరప్రసాద్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిఆర్ నాయుడు వెంటనే రాజీనామా చేయాలి : కాకాణి పూజిత





నెల్లూరు జిల్లా మార్చి 24 జనసంఘర్షణ:
పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మహిళా నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి, మాట్లాడిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత. పరమ పవిత్రమైనటువంటి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను బి ఆర్ నాయుడు దిగజార్చాడు. బి.ఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ గా కొనసాగే అర్హత లేదు. బి ఆర్ నాయుడు వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. కూటమి నాయకులు చేస్తున్న దురాగతాలకు వెంకటేశ్వర స్వామి కచ్చితంగా శిక్షిస్తాడు. రాజకీయాలతో సంబంధం లేని వైయస్ భారతీ రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటు. రాజకీయాలకు అతీతంగా వైయస్ భారతమ్మ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భారతమ్మ పట్ల మరొకసారి టిడిపి నేతలు నోరు జారితే సహించేది లేదు.
పూజితమ్మ కామెంట్స్: బిఆర్ నాయుడు స్త్రీ లోలుడని, ఒక మహిళ చంద్రబాబుకు స్వయంగా లేఖ రాసింది. అన్నీ తెలిసిన చంద్రబాబు బిఆర్ నాయుడు ను టీటీడీ చైర్మన్ ను చేశాడు. బి.ఆర్ నాయుడు లాంటి వ్యక్తి టీటీడీ చైర్మన్ గా పనికిరాడు అని, మహిళా భక్తులు వెళ్లి నిరసన తెలియజేస్తే, వారి మీద అక్రమ కేసులు పెట్టారు. కూటమి నేతలకు దేవుడంటే భయం, భక్తి, రెండూ లేవు. దైవం పేరు చెప్పి కూటమి నాయకులు పబ్బం గడుపుకుంటున్నారు. చంద్రబాబు నాయుడు మనవడి పుట్టినరోజు వేడుకల్లో బి ఆర్ నాయుడు పాలుపంచుకోవడం సిగ్గు చేటు. బి ఆర్ నాయుడి, టీవీ ఛానల్ లో చంద్రబాబు ను మంచిగా చూపిస్తారు కనుక పదవి నుండి అయణ్ణి తొలగించలేకపోతున్నారు. జగనన్న మీద తప్పుడు ప్రచారం చేస్తారు కాబట్టి బి ఆర్ నాయుడు ని వెనకేసుకొస్తారు. వెంకటేశ్వర స్వామి భక్తులు ఏమైనా పర్వాలేదు, వారి మనోభావాలతో పని లేదు కానీ చంద్రబాబుకు తన పదవే ముఖ్యం. మహిళల పట్ల ఏహ్య భావం ఉన్న బి ఆర్ నాయుడుని భువనేశ్వరి వెనకేసుకు రావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. తిరుమలేశునికి సేవ చేసే భాగ్యం ఎంతో పుణ్యం చేసుకుంటే దక్కుతుంది. పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం గొప్పతనం తెలియని వ్యక్తిని చైర్మన్ గా చేశారు. నాకు అనేక వ్యాపారాలు ఉన్నాయి టీటీడీ చైర్మన్ గా పనిచేయాల్సిన అవసరం లేదన్న బి ఆర్ నాయుడు లాంటి వ్యక్తిని, సమర్థిస్తూ ఈ సమాజానికి, భక్తులకు చంద్రబాబు ఏమి సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. కూటమి నాయకులు మహిళలపై చేస్తున్న అఘాయిత్యాలు, దాడులు, దౌర్జన్యాలను, ప్రవర్తిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారు. టీటీడీ చైర్మన్ గా కొనసాగే అర్హత లేని బిఆర్ నాయుడు, వెంటనే రాజీనామా చేయాలని ఎంతోమంది భక్తులు కోరుకుంటున్నారు. చంద్రబాబుకు బిఆర్ నాయుడు మీద ప్రత్యేకమైన అభిమానం ఉంటే, వేరే పదవి ఇచ్చి టీటీడీ చైర్మన్ పదవి నుండి తీసివేయాలి. బి.ఆర్ నాయుడు కంటే మంచి వ్యక్తులు కూటమి ప్రభుత్వంలో లేక టీటీడీ చైర్మన్ గా ఆయన్ని కొనసాగిస్తున్నారా? అర్థం కావడం లేదు. కూటమి నాయకులు మహిళలను గౌరవించడం నేర్చుకోవాలి. చంద్రబాబు, లోకేష్ లకు మహిళలంటే వారి కుటుంబ సభ్యులు మాత్రమే అని అనుకుంటున్నారు. కూటమి నాయకులు కావాలనే రెచ్చగొట్టి, గొడవలు సృష్టించి, వైఎస్ఆర్ సీపీ వాళ్ళు ఏదైనా మాట్లాడితే తిరిగి వారి మీద పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారు. రాజకీయాల్లో ఉన్న వ్యక్తుల గురించి మాట్లాడడం, విమర్శించడం, పరిపాటి. రాజకీయాలలో లేని వ్యక్తుల గురించి కూటమి నేతలు మాట్లాడడం సరైన పద్ధతి కాదు. రాజకీయాలతో సంబంధం లేని, ఏ రోజు ఎవరి గురించి మాట్లాడని భారతి రెడ్డిని నోటికి వచ్చినట్లు కూటమి నేతలు మాట్లాడడం బాధాకరం. ఏనుగు దారిన పోతుంటే కుక్కలు మొరుగుతాయి మొరగడం వాటి లక్షణం అనే విధంగా జగన్మోహన్ రెడ్డిని, భారతి రెడ్డిని, చూసి కొంత మంది మొరుగుతున్నారు. కూటమి నేతలు ఎంత మొరుగుతున్నా జగన్మోహన్ రెడ్డి, భారతమ్మ పట్టించుకోరు. జగన్మోహన్ రెడ్డి నాకు సొంత అన్నలాగా, భారతమ్మ నాకు వదిన.. వదిన అంటే తల్లితో సమానం. లోకేష్, చంద్రబాబు నిద్రలేస్తే మా తల్లిని అన్నారు అని గింజుకుంటున్నారు, మీ తల్లులు మాత్రమే తల్లులా, మిగిలిన వారికి తల్లులు ఉండరా. భారతమ్మ మీద కూటమి నేతలు, అకారణంగా నోరు పారేసుకుని మాట్లాడుతుంటే చంద్రబాబుకు, లోకేష్ లకు కనిపించడం లేదా. ఒక మహిళ అయినా భారత అమ్మను తిట్టినందుకు వారి మీద తగిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు, కనీసం వారిని మందలించారా. కావాలనే పని కట్టుకొని భారతమ్మ ను తిట్టిన వారికి పదవులు ఇస్తున్నారు, సన్మానాలు చేస్తున్నారు. మేము కూటమినేతలు లాగా దిగజారి మాట్లాడలేం, ఏమైనా మాట్లాడాలంటే మాకు సంస్కారం అడ్డువస్తుంది. భారతమ్మ మీద ఇంకొకసారి కూటమి నేతలు అకారణంగా మాట్లాడితే ఊరుకునేది లేదు, మీకు తగిన బుద్ధి చెబుతాం. భగవంతుడు అన్ని గమనిస్తున్నాడు. భారతమ్మ మీద అకారణంగా మాట్లాడుతున్న వారిని తప్పక శిక్షిస్తాడు. జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పేదల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారు. జగనన్న ప్రజల కోసం చేసిన మంచిని ఏ రోజు ప్రచారం చేసుకోలేదు. భారతమ్మ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు, ఆమె గురించి మాట్లాడే స్థాయి, అర్హత కూటమి నాయకులకు లేదు. కూటమి నాయకులు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజలను ఏ మార్చడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఇంకొకసారి భారతమ్మ గురించి మాట్లాడితే సహించేది లేదు,కుటుంబ సభ్యుల జోలికి రావొద్దు. ఏడుకొండలస్వామి అన్ని చూస్తున్నాడు మిమ్మల్ని తప్పక శిక్షిస్తాడు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా, ఎవరూ దేవుడు నుండి తప్పించుకోలేరు, మీరు చేసిన పాపం మీరే మొయ్యాలి. ఇకనైనా కూటమి నాయకులు చేసిన అపచారాలు, తప్పులకు లెంపలేసుకొని బుద్ధిగా మసులుకోండి. బి ఆర్ నాయుడుకు ఏమాత్రం నైతిక విలువలు ఉంటే, పవిత్రమైనటువంటి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి పదవికి తక్షణమే రాజీనామా చేయాలి. నైతిక విలువలు లేని బిఆర్ నాయుడు రాజీనామా చేసేందుకు వెనకాడితే చంద్రబాబు టిటిడి చైర్మన్ గా బిఆర్ నాయుడు ను వెంటనే తొలగించాలని మేము డిమాండ్ చేస్తున్నామని కాకాణి పూజిత అన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం




రేణిగుంట మార్చి 24 జనసంఘర్షణ:
రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆధ్వర్యంలో రేణిగుంట లోని ఒడ్డిమిట్టలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా క్షయ వ్యాధి నివారణ పై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్య ఆరోగ్య సిబ్బంది , ఆశాకార్య కర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ ఈ సంధర్భంగా మాట్లాడుతూ రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సంవత్సరం మార్చి 24న తేదీన ప్రపంచ క్షయవ్యాధి (టి.బి) దినోత్సవం జరుపుకుంటామని, వ్యాధిపై ప్రజలలో అవగాహన పెంచడం,వ్యాధిని నిర్మూలించడం సరైన చికిత్స గురించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడం దీని ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. వ్యాధిని సరైన సమయంలో గుర్తిస్తే, టిబి వ్యాధికి ఉచితంగా, పూర్తిగా నయం చేయగల చికిత్స అందుబాటులో ఉందని, లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు. క్షయ వ్యాధి ( టిబి) అనేది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుంది, కానీ శరీరంలోని ఇతర భాగాలకు కూడా వ్యాపించవచ్చు. టిబి వ్యాధి గాలి ద్వారా, తుమ్మినప్పుడు లేదా దగ్గినప్పుడు వ్యాపిస్తుంది. కానీ దీనికి భయపడాల్సిన అవసరం లేదు. టీ బి సోకిన వ్యక్తి ఇతరులకు వ్యాప్తి చెందకుండా మాస్క్ ధరించాలి. మన దేశంలో, "నిక్షయ్ పోషణ్ యోజన" వంటి పథకాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు (టెస్టులు), మందులను అందజేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చక్రపాణి, డిపిఎంఓ శ్రీ మునిసుబ్బరామిరెడ్డి, టి.బి సూపర్వైజర్ సుమశ్రీ లక్ష్మి, సూపర్వైజర్ లు కామరాజు, శివ శంకర్, బాబు, నాగరాజు, ఎఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహణ

తిరుపతి, మార్చి 24 జనసంఘర్షణ:



తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు (24-03-2026) ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం భాగంగా బైరాగిపట్టెడలోని ఎంజిఎం హై స్కూల్ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నిర్వహణ, హెల్మెట్ ధరించే ప్రాముఖ్యత, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వినియోగం వంటి ముఖ్యమైన రోడ్డు భద్రతా అంశాలపై విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా మహిళల కోసం స్వీయ రక్షణ పై కూడా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించి, బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు.ఈ కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తిరుపతి ఇన్స్పెక్టర్ ఎ. సంజీవ్ కుమార్, సిబ్బంది నిర్వహించారు.

## వీనస్ ఇంటర్నేషనల్ పురస్కారానికి విక్రమ సింహపురి వర్సిటీ అధ్యాపకురాలు ఎంపిక.



నెల్లూరు జిల్లా మార్చి 24 జనసంఘర్షణ:
విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం అంతర్జా తీయ స్థాయిలో మరో అరుదైన గుర్తింపును సాధిం చింది. వర్సిటీలోని సోషల్ వర్క్ విభాగానికి చెందిన అధ్యాపకురాలు డాక్టర్ ఆర్. మధుమతి ప్రతిష్టాత్మకమైన 'వీనస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్' పురస్కారానికి ఎంపికయ్యారు. విద్య, పరిశోధన, సమాజ సేవా రంగాల్లో ఆమె చేసిన అసమాన కృషిని గుర్తిస్తూ ఈ అంతర్జాతీయ స్థాయి అవార్డును ప్రదానం చేశారు. వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా పురస్కారం అందజేత విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు తన కార్యాలయంలో డాక్టర్ మధుమతికి ఈ అవార్డును అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ మధుమతి సాధించిన ఈ విజయం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని కొనియాడారు. కేవలం విద్యా బోధనకే పరిమితం కాకుండా, పరిశోధనలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆమె చూపిన నిబద్ధత అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి అంతర్జాతీయ పురస్కారాలు వర్సిటీ ప్రతిష్టను పెంచడమే కాకుండా, ఇతర అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థుల్లో కొత్త స్ఫూర్తిని నింపుతాయని ఆకాంక్షించారు. వర్సిటీకి లభించిన అరుదైన గౌరవం: విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. సునీత మాట్లాడుతూ, అంతర్జాతీయ వేదికపై విక్రమ సింహపురి యూనివర్సిటీ పేరు మారుమోగడం సంతోషదాయకమన్నారు. డాక్టర్ మధుమతి తన నిరంతర శ్రమతో ఈ స్థాయికి చేరుకున్నారని, భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు.వెల్లువెత్తిన అభినందనలు: ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సి.హెచ్. విజయ, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని డాక్టర్ మధుమతిని అభినందించారు. సోషల్ వర్క్ విభాగం ద్వారా సమాజంలోని అట్టడుగు వర్గాల అభివృద్ధికి ఆమె చేసిన సేవలు ఈ అవార్డు ద్వారా గుర్తింపు పొందాయని వారు హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ మధుమతి విజయంతో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరిందని వర్సిటీ వర్గాలు వెల్లడించాయి.

# ఎస్ ఆర్ పురంలో 14 కోట్లతో మహిళా డిగ్రీ కళాశాల..

- ప్రభుత్వ విప్ ఎంఎల్ఏ డాక్టర్ థామస్
- జూన్ నుంచి ఎస్ఆర్ పురం మహిళా డిగ్రీ కళాశాల అడ్మిషన్లు ప్రారంభం

ఎస్ఆర్ పురం మార్చి 24 జనసంఘర్షణ:



ఎస్ఆర్ పురం మండలంలో 14 కోట్లతో మహిళా డిగ్రీ కళాశాల మంజూరు అయిందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. మంగళవారం ఎస్ఆర్ పురం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాప్రతినిధులు నాయకులతో అలాగే పాఠశాల సిబ్బందితో సమిచ్చే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ జూన్ నుంచి ఎస్ఆర్ పురం మహిళా డిగ్రీ కళాశాల అడ్మిషన్లు ప్రారంభమవుతాయి. కావున ఎస్ఆర్ పురం మండలం ,పాలసముద్రం మండలం, కార్వేటినగరం మండలం, గంగాధర, నెల్లూరు వెదురుకుప్పం మండలాల ఇంటర్మీడియట్ పాసైన బాలికలను ఎస్ఆర్ పురం మహిళా డిగ్రీ కళాశాలలో చేర్పించాలని తెలియజేశారు.. ఎస్ఆర్ పురం మహిళా డిగ్రీ కళాశాలలో చేరిన బాలికలందరికీ ఉచితంగా సైకిల్ అందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు. అలాగే టిడిపి నాయకులందరూ మహిళలు డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. అనంతరం జనసేన పార్టీ ఇన్చార్జి పొన్నా యుగంధర్ ఎస్ఆర్ పురం మహిళా డిగ్రీ కళాశాలలో చేరే బాలికలకు యూనిఫామ్ ఉచితంగా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిత్తూరు సావిత్రమ్మ, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. అలాగే ఎస్ఆర్ పురం మండల టిడిపి అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకుడు గంధమనేని రాజశేఖర్ నాయుడు, సహకార సంఘ చైర్మన్ నిరంజన్ రెడ్డి, నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్, బాలాజీ నాయుడు, గొల్లపల్లి సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ సర్పంచ్ కుప్పయ్య, గజేంద్ర జయరాజ్, నాయకులు పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్

**-ఎంఎంసి భూమిపూజకు ఆహ్వానం...**

**-కీలక సమస్యల పరిష్కారానికి ఆదేశాలు**

**ఉప్పల్ జనసంఘర్షణ**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, వచ్చే వారం నిర్వహించనున్న మల్కాజిగిరి మున్సిపల్ కమిషనరేట్ (ఎంఎంసి) భూమిపూజ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజలకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, రామంతపూర్ ప్రాంతంలో కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు. చర్లపల్లి డివిజన్ పరిధిలో ఇందిరా గృహకాల్ప పథకం కింద నిర్మించిన కాలనీల్లో నీటి లీకేజీలు, డ్రైనేజ్ సమస్యలు, స్లాబ్ పగుళ్లు వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొంటూ, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖలకు తక్షణ ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అలాగే కాలనీల చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి రక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పటేల్ కుంట, రామంతపూర్ చిన్న చెరువుల అభివృద్ధి చేపట్టాలని కూడా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ వినతులపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉప్పల్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం హామీ ఇవ్వగా, ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ముసాపేట్ నివాసానికి ఆర్థిక సహాయం

**- టీపీసీసీ ఉపాధ్యక్షులు,కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి జనసంఘర్షణ, :**



కూకట్ పల్లి నియోజకవర్గంలోని ముసాపేట్కు చెందిన మంగళగిరి చక్రధర్ తీవ్ర అనారోగ్యానికి గురై పేరాలసిస్ సమస్యతో బాధపడుతూ నారాయణ హాస్పిటల్లో చికిత్స పొందారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయనకు సహాయం అందించేందుకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావును సంప్రదించిన చక్రధర్ కుటుంబ సభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంగళగిరి చక్రధర్ వైద్య చికిత్స కోసం రూ. 60,000/- (అక్షరాల అరవై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. ఈ చెక్కును బండి రమేష్ చేతుల మీదుగా కూకట్ పల్లి ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చక్రధర్కు అందజేశారు. ఈ సందర్భంగా చక్రధర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సాయి బాబు, సాయి తులసి, సాయి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయం, స్థానిక నాయకుల సహకారం బాధితులకు ఎంతగానో ఉపశమనం కలిగిస్తున్నాయి.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి... జీవితాన్ని కాపాడుకోండి”

**- విద్యార్థులకు జగద్గిరిగుట్ట సీఐ వెంకటేష్ కీలక సూచనలు**

**కూకట్ పల్లి జనసంఘర్షణ, :**



యువత భవిష్యత్తును చీకటిలోకి నెట్టే మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ విద్యార్థులకు స్పష్టంగా హితవు పలికారు. చిన్న వయసులోనే సరైన అవగాహన కలిగి ఉంటేనే భవిష్యత్తును కాపాడుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. స్థానిక రాజీవ్ గృహకల్ప లోని సంస్కృతి పాఠశాలలో జగద్గిరిగుట్ట పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ అవగాహన శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ వెంకటేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. “దీపం కాలుతుందని తెలిసి ఎవరూ తాకరు... అదే విధంగా మత్తు పదార్థాల జోలికి కూడా పోకూడదు” అంటూ ఆయన విద్యార్థులకు బలమైన సందేశం ఇచ్చారు. తెలియని వయసులో కొందరు మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో నకిలీ వస్తువుల మాదిరిగానే మత్తు పదార్థాలు కూడా సులభంగా అందుబాటులోకి వస్తున్నాయని, అయితే వాటిని అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు

**. బాలికలకు ప్రత్యేక సూచనలు:**

బాలికలు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని, తెలిసినవారైనా - తెలియని వారైనా అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. సోషల్ మీడియా ప్రభావానికి లోనుకాకుండా, తల్లిదండ్రులు- ఉపాధ్యాయులు చూపిన మార్గంలో సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. సమాజం పట్ల బాధ్యతతో ఉండి, ఎవరైనా ప్రమాదంలో ఉంటే సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, కానిస్టేబుళ్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల్లో అవగాహన పెంపొందించారు.

# తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షునిగా ఓదెలు

**శంకరపట్నం జనసంఘర్షణ :**





శంకరపట్నం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షునిగా ఆరేపల్లి ఓదేలు, ఉపాధ్యక్షులుగా దండు సమ్మయ్య, కలకుంట్ల సాగర్ లను నియామకము చేసి నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు క్యా దాసి ప్రభాకర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడారు. శంకరపట్నం మండలం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జల కాంతం ఆదేశం మేరకు మొలంగూర్ శివారులో గల శ్రీ లక్ష్మీ ప్రసన్న గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో అంబేద్కర్ యువజన సంఘం మండల సమావేశాన్ని నిర్వహించి నూతన సంఘాన్ని సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో, సమావేశంలో నూతన అధ్యక్షునిగా తాడికల్ గ్రామానికి చెందిన ఆరేపల్లి ఓదేలు, ఉపాధ్యక్షులుగా గద్దపాక గ్రామానికి చెందిన కనుకుంట్ల సాగర్,మొలంగూర్ గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన, సీనియర్ జర్నలిస్ట్, శంకరపట్నం ప్రెస్ క్లబ్ ఐజేయు మాజీ అధ్యక్షులు దండు సమ్మయ్య లను నియమించి నియామక పత్రాన్ని అందజేసినట్లు జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఓదెలు, ఉపాధ్యక్షులు సమ్మయ్య, సాగర్ తమ నియామకానికి కృషిచేసిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులకు మండల నాయకులకు ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గం నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు దాసారపు భద్రయ్య, రామగిరి రాములు, కనకం సూరయ్య, బండారి స్వప్న తిరుపతి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప ప్రధాన కార్యదర్శులు బొజ్జ రవి, మైసాని మనోహర్, మైనాల నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు తప్పట్ల అంజయ్య, అధికార ప్రతినిధి గడ్డం నాగరాజు, జిల్లా, మండల సీనియర్ నాయకులు కిష్టయ్య, సతీష్, శ్రీనివాస్, నరసయ్య శంకర్, భాస్కర్, నాగయ్య, చంద్రమౌళి, శ్రీనివాస్, సమ్మయ్య, సంపత్, సామి, రవి, రాజ్ కుమార్, మహేష్ వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో చెరువులకు మహర్దశ..!

**-రూ.102 కోట్లతో సుందరీకరణ,అభివృద్ధి పనులు**

**-ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ పరమేశ్వర్రెడ్డి**

**-హెచ్.ఎం.టి పెద్ద చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**ఉప్పల్ జనసంఘర్షణ :**







ఉప్పల్ నియోజకవర్గంలోని చెరువులను రూ.102 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ మందుముల పరమేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. చెరువులలో అభివృద్ధితో పాటు సుందరీకరణ పనులను కూడా చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ మందుముల పరమేశ్వర్రెడ్డి ఆహ్వానం మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ నాచారం(హెచ్ఎంటీనగర్) చెరువును సందర్శించారు. నాచారం చెరువులో త్వరలోనే అభివృద్ధి, సుందరీకరణ పనులను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రంగనాథ్ తెలిపారు. రూ.30 కోట్ల నిధులతో త్వరలోనే పనులు జరుగుతాయన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని చెరువుల అభివృద్ధి, సుందరీకరణకు కృషి చేస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ మందుముల పరమేశ్వర్రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో మొదటి విడతలో నాలుగు చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులకు నిధులు సైతం మంజూరు చేయించినట్టుగా చెప్పారు. ఉప్పల్ నల్ల చెరువు రూ.20 కోట్లు,నాచారం(హెచ్ఎంటీనగర్) చెరువు రూ.30 కోట్లు, కాప్రా చెరువు రూ.35 కోట్లు, రామంతాపూర్ పెద్ద చెరువు రూ.17 కోట్ల చొప్పున నిధులొచ్చినట్టుగా తెలిపారు. ఇప్పటికే ఉప్పల్ నల్లచెరువులో పనులను చేపట్టి తుది దశలో ఉన్నాయన్నారు. అతిత్వరలోనే నాచారం. మిగతా చెరువులలో పనులను చేపట్టనున్నట్టుగా చెప్పారు. ఈకార్యక్రమంలో హెచ్,ఎం.టి కాలనీ ప్రధాన కార్యదర్శి రామ కోటేశ్వరరావు,రవీందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి,హెచ్ఆర్ మోహన్,ప్రకాష్ రెడ్డి,అశ్వద్ధామ రెడ్డి,భావన గౌడ్,మహేష్ యాదవ్, రమేష్ గౌడ్,నూతలకంటి రాజు,సంతోష్ రెడ్డి, రాజి రెడ్డి,కృష్ణ యాదవ్,వెంకట్ రెడ్డి, వెంకట్ గౌడ్,తుంగ తిరుపతి, సూర్య యాదవ్, కేయూం జకీమ్, అబ్రహం,చిలకనగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,బజాజ్ జగన్ గౌడ్,ఆకిటి ఆగం రెడ్డి, చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు ముల్కాపల్లి రాజేష్ ముదిరాజ్, కొంపల్లి బాలరాజ్,ముదిరాజ్, నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ ,బొట్టు రాజేష్ ,పల్లె రమేష్ గౌడ్, మంచాల రఘు ,రాధాకృష్ణ , శంకర్ ,గణేష్, కిరణ్ ,జగదీష్ ముదిరాజ్ ,తిరుపాటి జంగయ్య ,శ్రీరాములు, శ్రావణ్ ,డేవిడ్ ,రాము గౌడ్, అమరేశ్వరి ,సుశీలమ్మ ,గీత, సమత, సంతోష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు

# చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి పనులకు శ్రీకారం

**-ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**-డ్రైనేజ్, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన**

**-ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబాటు**

**ఉప్పల్ జనసంఘర్షణ, :**



ఉప్పల్ నియోజకవర్గ కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలకు ఉత్సాహంగా శ్రీకారం చుట్టారు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. డివిజన్లో పలు మౌలిక వసతుల పనులకు ఆయన శంకుస్థాపనలు నిర్వహించారు. కుషాయి గూడలోని పోచమ్మ గుడి సమీపంలో స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ పనుల ద్వారా వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు గణనీయంగా తగ్గి, కాలనీవాసులకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. అనంతరం చక్రిపురం కాలనీలో సీసీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, రహదారి అభివృద్ధితో రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. అలాగే టీచర్స్ కాలనీలో కూడా సీసీ రోడ్ల పనులను ప్రారంభించి, స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి, చర్లపల్లి డివిజన్ నాయకులు, కాలనీ ప్రతినిధులు, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోళ్ళపాడులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**కర్నూల్ జనసంఘర్షణ**





శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో మిడుతూరు మండలం, రోళ్ళపాడు గ్రామంలోని శ్రీరామాలయం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ధర్మప్రచారకులు కె. సిద్దారెడ్డి శ్రీరామపట్టాభిషేకంపై ఉపన్యసించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలను నిర్వహించారు. తితిదే ఇలాంటి కార్యక్రమాలను మారుమూల గ్రామాలలో కూడా ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ పేరెడ్డి వేంకట రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాలు మంగళవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు ఉపన్యాసం, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తితిదే హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. మాజీ సర్పంచ్ నాగారెడ్డి రామస్వామి రెడ్డి, ధర్మప్రచారకులు బొంతు రామ్మోహన్, ధర్మప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు ఎన్.చిన్న నారాయణ, అర్చకులు టి.మనోహర్ శర్మ, ఇ. వెంకటేశ్వర్లు గౌడు, ఇ. నారాయణ గౌడు, యోగి ఎల్లయ్యతో పాటు భజన మండలి సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
బుధవారం
25 మార్చి 2026

# అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో బిఆర్ఎస్ విద్యార్థి నేత హౌస్ అరెస్ట్

**- బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్**

**కూకట్ పల్లి జనసంఘర్షణ**



కూకట్పల్లి నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ (వి) ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్ను పోలీసులు ముందస్తు చర్యగా నేడు హౌస్ అరెస్ట్ చేశారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనకుండా అడ్డుకునే ఉద్దేశంతో ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం. విద్యార్థి సంఘాల నాయకులు ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజాస్వామ్యంలో తమ హక్కులను అణిచివేయడమని ఆరోపిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో సంబంధం ఉన్న ముఖ్యమైన అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, లేకపోతే తమ ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. మరోవైపు, నగరంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తును కట్టుదిట్టం చేశారు. ఎక్కడైనా అశాంతి నెలకొనకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.

# గోకవరం మండలంలో ఉపాధి హామీ పనులపై 18వ సామాజిక తనిఖీ

**-పనుల అమల్లో పారదర్శకత పట్ల అధికారులు దృష్టి**

**గోకవరం జనసంఘర్షణ. :**



గోకవరం మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఇజీఎస్) కింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులపై 18వ సామాజిక తనిఖీ మంగళవారం ఎంపిడివో కార్యాలయంలో ఘనంగా జరిగింది. మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీల్లో అమలైన పనుల నాణ్యత, వ్యయాల పారదర్శకత, అమలు పురోగతిపై అధికారుల బృందం పూర్తి స్థాయి పరిశీలన చేపట్టింది. ఈ తనిఖీని డ్వామా పిడిఓ ఎ. నాగమహేశ్వరరావు, ఎపిడిఓ రాంప్రసాద్, జిల్లా విజిలెన్స్ అధికారిణి పి. రత్నకుమారి సమన్వయంతో నిర్వహించారు. ఉపాధిహామీ కార్యక్రమాల అమలు గ్రామస్థాయిలో ఎలా జరుగుతుందో తెలుసుకునేందుకు గ్రామ ప్రజలు, ఉపాధి బృందాలు పాల్గొని ప్రశ్నలు అడిగి తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ముఖ్య వివరాలు ఇలా...ఉపాధిహామీ పథకం కింద 894 పనులకు 15.77 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు వెల్లడించారు. పంచాయతీరాజ్ మెటీరియల్ కింద చేపట్టిన 124 పనులకు ?9.28 కోట్లు వినియోగించినట్లు తెలిపారు. అడవి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 8 పనులకు 11.35 లక్షలు వెచ్చించి నట్లువివరించారు. తనిఖీలో గుర్తించిన లోపాల నేపథ్యంలో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు అమలైన పనులపై మొత్తం 1,03,507/- రికవరీ చేయాలని ఆదేశించినట్లు అధికారులు స్పష్టం చేశారు. అధికారుల భాగస్వామ్యం కార్యక్రమంలో ఎంపిడివో యం. గోవిందు, ఈఓ శ్రీనివాసరావు, ఎపిఒ పి.యస్. అప్పలరాజు, ఎస్ఆర్పి కె. వెంకటరమణ, మండల ఇంజనీరింగ్ అధికారులు, సామాజిక తనిఖీ బృందం, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అస్సాగో కంపెనీ పబ్లిసిటీ -- గ్రామస్తుల నీటి కష్టాలు విని వినకపోవడం పై ఆగ్రహం

**భూగర్భ జలాలు మాయమవుతున్నాయంటే... పబ్లిసిటీ కోసం ప్లాంట్లు?**

**గోకవరం జనసంఘర్షణ :**



గ్రామంలో సాగు, తాగునీటి సమస్యలు రోజురోజుకూ తీవ్రమ వుతుండగా, అస్సాగో కంపెనీ ప్రచార యత్నాలు గ్రామస్థుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేపుతున్నాయి. భూగర్భ జలాలు తగ్గిపోవడానికి కారణం కంపెనీ బెడదే అని రైతులు చెబుతుంటే, మరోవైపు యాజమాన్యం మాత్రం "మేము మినరల్ వాటర్ ప్లాంట్లు ఇస్తున్నాం, భక్తుల దాహార్తిని తీర్చుతున్నాం" అంటూ ప్రచారం చేసుకోవడం గ్రామస్తులకు తగని చర్యగా భావిస్తున్నారు. సోమవారం స్థానిక రైతు సత్యం సూర్యప్రకాష రావు భూగర్భ జలాల తగ్గుదలపై అధికారులకు ఫిర్యాదు చేయడంతో విషయం పెద్ద ఎత్తున ప్రాధాన్యం సంతరించుకుంది. వెంటనే మంగళవారం ఉదయం అస్సాగో కంపెనీ యాజమాన్యం గ్రామంలోకి మినరల్ వాటర్ ప్లాంట్ తీసుకొని వచ్చి, ఆలయంలో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించింది. ఆలయ నిర్వాహకుల ద్వారా గ్రామస్తులకు రావాలని సమాచారం పంపింది. గ్రామస్తుల నిరసన అయితే గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని పూర్తిగా బహిష్కరించారు. "భూగర్భ జలాలు ఎండిపోయేందుకు కారణం కంపెనీ యాజమాన్యమే. ఇప్పుడు నీటి సమస్యను కంటితుడుపు చర్యలతో మాయంచేయాలనుకుంటున్నారు" అంటూ గ్రామస్థులు తీవ్రంగా స్పందించారు. గ్రామంలో బావులు ఎండిపోతుండగా, పంటలు నష్టపోతుండగా కంపెనీ మాత్రం ప్రచార కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలు,ఆసుపత్రులు నాణ్యమైన సేవలకు ప్రతీకలుగా నిలవాలి

**-జిల్లా కలెక్టర్ అంకిత్**

**అన్నపురెడ్డిపల్లి జనసంఘర్షణ :**

ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ఆదర్శ కేంద్రాలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యా మరియు వైద్య సేవల అమలును సమగ్రంగా పరిశీలించారు. మొదటగా ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మందుల గది, ప్రయోగశాల (ల్యాబ్), ఇన్పేషెంట్ విభాగం, స్టాక్ రిజిస్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అవుట్పేషెంట్ రిజిస్టర్ను పరిశీలించి, రోజువారీగా వచ్చే రోగుల సంఖ్యపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అవుట్పేషెంట్ వార్డులో ఉన్న ఒక బాలుడితో మాట్లాడి, కుక్క కాటు టీకా కోసం వచ్చినట్లు తెలుసుకుని, టీకాలు అందుబాటులో ఉన్నాయా అని విచారించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఏ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారో, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉందా అనే అంశాలపై ఆరా తీశారు. తనిఖీ సమయంలో మెడికల్ అధికారి అందుబాటులో లేకపోవడంతో కారణాలను ప్రశ్నించగా క్షేత్రస్థాయిలో పర్యటనలో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు, వెంటనే మెడికల్ అధికారిని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది సిబ్బంది యూనిఫాం (ఆప్రాన్) ధరించకపోవడాన్ని గమనించి, విధి సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. సిబ్బంది డిప్యూటేషన్పై అధిక సంఖ్యలో విధులు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తించి, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులను





పరిశీలిస్తూ, ఇటీవల జరిగిన ఇంగ్లీష్ పరీక్షపై విద్యార్థులను అడిగి తెలుసుకుని, రాబోయే గణిత పరీక్షకు క్రమబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. ఉపాధ్యాయులు ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించి, సులభ పాఠాలను పునరావృతం చేయిస్తూ విద్యార్థులను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని తనిఖీ చేశారు. మెనూలో ఉన్న కొన్ని పదార్థాలు లేకపోవడంపై కారణాలు అడిగి తెలుసుకుని, వడ్డించిన ఆహారాన్ని తిని రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. వంటల్లో ఉప్పు అధికంగా ఉన్నట్లు గమనించి, సరిపడ మోతాదులో మాత్రమే వినియోగించాలని సూచించారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలంటే మెనూ ప్రకారం అన్ని పదార్థాలు తప్పనిసరిగా వండాలని స్పష్టం చేశారు. స్టోర్ రూమ్ను పరిశీలించి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు. ఎండాకాలంలో కూరగాయలు త్వరగా పాడయ్యే అవకాశం ఉన్నందున తాజా, నాణ్యమైన కూరగాయలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. మెనూలో ఉన్న బీట్రూట్, పాలకూర అందుబాటులో లేకపోవడంపై ప్రశ్నించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు గురించి విచారించి, ఆర్ ఓ ప్లాంట్ నుంచి వచ్చే వేస్ట్ వాటర్ను శుభ్రత పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ట్యాపుల లీకేజీ గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ముఖ్య కేంద్రాలని తెలిపారు . విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం, పరిశుభ్ర వాతావరణం కల్పించడం అత్యవసరమని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు క్రమబద్ధంగా చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు వారికి సమగ్ర మార్గదర్శనం అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి రోగికి సమయానుకూలంగా వైద్య సేవలు, ఔషధాలు అందుబాటులో ఉండేలా చూడాలని, టీకాలు మరియు అత్యవసర మందులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను వేగంగా ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించేలా అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉండాలని, రిఫరల్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ పాటిస్తూ యూనిఫాం నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, లోపాలు గుర్తించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మెడికల్ అధికారి ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరికుంటలో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

**-నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు పనులను పర్యవేక్షించిన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**

**చిల్కానగర్ జనసంఘర్షణ :**

చిల్కానగర్ డివిజన్కు చెందిన కుమ్మరికుంట కాలనీ వాసులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న లో వోల్టేజ్ సమస్యకు చివరకు శాశ్వత పరిష్కారం దొరికింది. కాలనీ సభ్యుల అభ్యర్థన మేరకు మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చొరవతో నూతన ట్రాన్స్ఫార్మర్ను ఎలక్ట్రికల్ శాఖ ఏఈ ద్వారా సాంక్షన్ చేయించి ఏర్పాటు చేయించారు. తరచుగా లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల విన్నపాన్ని వెంటనే ప్రతిస్పందించిన బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, సంబంధిత ఎలక్ట్రికల్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పనుల పురోగతిని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఇకపై కుమ్మరికుంటలో లో వోల్టేజ్ సమస్య పూర్తిగా పరిష్కారమవుతుంది. ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవడం మా బాధ్యత", అని పేర్కొన్నారు. అదే విధంగా రహదారికి అడ్డంగా నిలిచి ప్రమాదానికి దారి తీస్తున్న రెండు ఎలక్ట్రికల్ పోల్స్ను తొలగించాలని ఏఈని కోరగా, "తక్షణమే పోల్స్ తొలగించి ప్రజలకు ఎలాంటి ప్రమాదం లేకుండా చర్యలు తీసుకుంటాం" అని ఏఈ హామీ ఇచ్చారు. లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్కు కుమ్మరికుంట కాలనీ ప్రజలు



కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎద్దుల కొండల్ రెడ్డి,సదానంద్ చారి,భూపతి,రమేష్,నరేష్, సత్యనారాయణ,నరసింహ, లావణ్య, అన్నపూర్ణ, లలిత, యాదలక్ష్మి,శ్యామ్,బంటి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండలో ప్రభుత్వ వైద్య శిబిరానికి భారీ స్పందన

**-99 రోజుల ఆరోగ్య మిషన్లో భాగంగా ప్రత్యేక శిబిరం ప్రారంభం**

**వెల్దండ జనసంఘర్షణ :**

కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య మిషన్" కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సేవలను పొందుతున్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ప్రారంభించారు. అనంతరం శిబిరాన్ని సందర్శించి, అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ వారి ఆరోగ్య సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె. రవికుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు స్పెషలిస్ట్ వైద్య సేవలు గ్రామాల వద్దకే చేరుతున్నాయని తెలిపారు. శిబిరంలో స్త్రీరోగ నిపుణులు, శిశు వైద్యులు, ఎముకల నిపుణులు, కంటి వైద్యులు, దంత వైద్యులు, జనరల్ ఫిజీషియన్లు పాల్గొని వివిధ రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందించారు. టిబి నియంత్రణపై ప్రత్యేక దృష్టి ప్రపంచ క్షయవ్యాధి నియంత్రణ దినోత్సవం నేపథ్యంలో ప్రారంభించిన 100 రోజుల టిబి నియంత్రణ ప్రత్యేక కార్యక్రమం రెండో దశలో భాగంగా, 14 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్లు డా. రవికుమార్ తెలిపారు.

# భీమన్నను దర్శించుకున్న ఉమ్మడి కరీంనగర్ విజిలెన్స్ ఎస్పీ

**వేములవాడ జనసంఘర్షణ :**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విజిలెన్స్ ఎస్పీ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విలేకరులు కావలేను



తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
జన సంఘర్షణ దిన పత్రికలో పనిచేయుటకు
జిల్లాల వ్యాప్తంగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గల
వారికి ఆర్.సి. ఇంచార్జీలు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు అసక్తి, ఉత్సహం కలిగిన యువతి,
యువకులు కావలేను. సీనియర్‌లకు ప్రధాన్యత ఇవ్వబడును
వివరాలకు సంప్రదించండి 63050 26524

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co